RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 07 ‖ గుంటూరు ‖ శనివారం, మే 10, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12



# 'ఆకాశ్' క్షిపణి

## పాకిస్థాన్‌పై ఉరుమై.. భారత ఆర్మీకి తురుపై..

పాకిస్థాన్ డ్రోన్ దాడులను తిప్పికొట్టడంలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థదే కీలక పాత్ర!

డ్రోన్స్‌తో చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

ఆకాశ్‌ను సమర్థవంతంగా ఉపయోగించిన భారత్.. పెద్ద ఎత్తున ఆకాశ్ మిసైల్స్ మోహరింపు

2

## జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం

పాక్ కాల్పుల్లో మృతి చెందిన జవాన్ మురళీ నాయక్

మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండా

కల్లితండాకు మురళీ నాయక్ పార్థివదేహం

## తప్పుడు ప్రచారాల్లో పాక్ ఆరితేరింది

- పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశా
- ఒక ఏడీ రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు భారత్ వెల్లడి
- పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోంది



## భారత్ దాడులతో పాక్ బెంబేలు

తెహ్రీక్‌ఇ-తాలిబన్ దాడుల్లో 20 మంది పాక్ సైనికులు హతం

షెహబాజ్ పిరికిపంద అంటూ పాక్ ఎంపీలు ఆగ్రహం

పార్లమెంటులో మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నఅధికార పార్టీ ఎంపీ

## అమల్లోకి పౌర రక్షణ చట్టం



- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు
- అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలి
- భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది



## తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

- భారత్-పాక్ ఉద్రిక్తతలు.. నిత్యావసర నిల్వలపై కేంద్రం కీలక ప్రకటన!
- దేశంలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల కొరత లేదు
- కేంద్రం ప్రజలకు హామీ ఇచ్చింది.
- అన్ని నగరాల్లో ఈ వస్తువుల సరఫరాను స్థిరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నాం


# హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

- జూలై 10న నీరు విడుదల చేస్తాం
- పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం
- కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు
- హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించినలో సీఎం



**ఉరవకొండ**

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు పూర్తయితే ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయా పురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను శుక్రవారం సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తాం. ప్రాజెక్టులో ఫేజ్ %-% 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. - మిగతా3లో



## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్

- అవసరమైతే వారిని కూడా రంగంలోకి!!
- ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అధికారాలు
- అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండని సూచనలు

# వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది

భారత సైన్యానికి రక్షణగా పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు

నరేంద్ర మోదీకి దైవ బలం, ఆశీస్సులు ఉండేలా భగవంతుడిని ప్రార్థించాలని

శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయి



**అమరావతి**

పాకిస్థాన్ మీద భారత బలగాలు చేస్తున్న ఆపరేషన్ సిందూర్ ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. శత్రు మూకలపై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దైవ బలం, ఆశీస్సులు ఉండేలా - మిగతా3లో

## సంపాదకీయం

# పాకిస్థాన్ స్వయంకృతాపరాధం

పాకిస్థాన్ స్వయంకృతాపరాధాలే ఈనాడు అనేక విధాలుగా వెంటాడుతున్నాయి. ఉగ్రవాదం విషసర్పాలకు నిధుల పాలు పోసి పెంచడమేకాక, తమ నీడలో ఆశ్రయం కల్పించడం ప్రపంచ వేదిక మీదనే కాదు, తమకు మద్దతు ఇచ్చే దేశాల దృష్టిలోనూ పలుచనైపోతోంది. ఆపరేషన్ సిందూర్ పేరున భారత్ పాకిస్థాన్ పరిధిలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. వీటిలో పాకిస్థాన్ కోట్లీ మిలిటరీ క్యాంపస్‌కు కేవలం రెండు కిమీ దూరంలోనే మర్కాజ్ అబ్బాస్ ఉగ్రస్థావరం ఉందంటే ఏమనుకోవాలి? పాకిస్థాన్ రక్షణ మంత్రి కూడా ఉగ్రవాదులకు తమ ప్రోత్సాహం ఉండడం పొరపాటే అని ఒప్పుకున్నారు కూడా. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికులు హాజరు కావడం అనేక దేశాలు తప్పు పడుతున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ విస్మరించి పాకిస్థాన్ తన సార్వభౌమత్వానికి భారత్ తీవ్ర విఘాతం కలిగించిందని ప్రచారం చేయడం విస్మయం కలిగిస్తోంది. అణ్వాయుధాలను ఇప్పుడు ప్రయోగిస్తామని బెదిరిస్తోంది.

అమెరికన్ సైంటిస్టుల ఫెడరేషన్ వివరాల ప్రకారం పాకిస్థాన్ తన అణ్వాయుధాలను తన దేశంలో అనేక చోట్ల గుట్టుగా పెట్టి ఉంచింది. భారత్‌కు 180 వరకు అణ్వాయుధాలు ఉండగా, పాకిస్థాన్‌కు 170 వరకు సరిసమానంగా అణ్వాయుధాలు ఉన్నాయని ఫెడరేషన్ పరిశీలనలో తేలింది. ఇంత భారీగా అణ్వాయుధాలను ఎలా సేకరించిందో అంతుపట్టడం లేదని అమెరికా కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. పాకిస్థాన్ దగ్గర భూ ఆధారిత వ్యూహాత్మక, యుద్ధభూమి శ్రేణి బాలిస్టిక్ క్షిపణి హెచ్ఎటిఎఫ్ ఉంది. ఇవి గరిష్ఠంగా వంద కిలోమీటర్ల లోపు లక్ష్యాలను ఛేదిస్తాయి. సింధుజలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ఎప్పుడైతే భారత్ ప్రకటించిందో అప్పటినుంచి అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పాక్ హెచ్చరించడం మొదలు పెట్టింది. సింధుజలాలు అందకుంటే తమ దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి, ప్రజల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాకిస్థాన్ భయపడుతోంది. అందుకనే అణ్వాయుధాల బూచిని చూపించి భారత్‌ను భయపెడుతోంది.

భద్రతా మండలి సమావేశంలో ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, యుద్ధం వరకు పరిస్థితి తీసుకురావద్దని సూచనలు వచ్చినా పాక్ పెడచెవిని పెడుతోంది. రెండేళ్ల క్రితం సౌదీ అరేబియా పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అల్ అరేబియా వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉభయ దేశాలకు యుద్ధం ప్రత్యామ్నాయం కాబోదని, అణుయుద్ధమే వస్తే ఎవరూ బతకరని అన్నారు. తాము అణ్వస్త్ర దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసమే తప్ప ఎవరిమీదనో ప్రయోగించడానికి కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. మరి ఇప్పుడు అణ్వాయుధ ప్రయోగం గురించి ఎందుకు మళ్లీ ప్రస్తావిస్తున్నారో, ఎవరి అండచూసుకుని బెదిరిస్తున్నారో తెలియడం లేదు. అణ్వాయుధ ప్రయోగం ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తుంది. గత కొన్నేళ్ల నుంచి ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్ కూరుకుపోతోంది.

2023 జూన్‌లో వరదల వల్ల పాకిస్థాన్ 30 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది. చైనాతో సంబంధాలు పాకిస్థాన్‌ను అప్పుల ఊబిలోకి నెట్టేశాయి. చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ ఇస్లామాబాద్ శక్తికి మించిపోయింది. దీనివల్లనే పాకిస్థాన్ 64 బిలియన్ డాలర్ల వరకు చైనాకు రుణపడవలసి వచ్చింది. సౌదీ అరేబియాతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ పాక్‌కు గట్టెక్కేదారి కనిపించడం లేదు. షెహబాజ్ షరీఫ్ సోదరుడు నవాజ్ షరీఫ్ పాక్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి గట్టిగానే ప్రయత్నించారు. అంతకు ముందు 1999 ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాకిస్థాన్‌తో మైత్రికి ఎంతో కృషి చేశారు. లాహోర్‌కు బస్సు యాత్ర నిర్వహించారు.ఆ తర్వాతే కార్గిల్ యుద్ధం జరిగి భారత్ గెలిచింది. ఆ తర్వాత ఢిల్లీ ఖాట్మండ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు.

అప్పటి విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ ఉగ్రవాదుల డిమాండ్‌కు తలవంచి కరడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజర్‌ను విడుదల చేశారు.అప్పటి నుంచి పాకిస్థాన్ ప్రోత్సాహం వల్లనే ఉగ్రవాదుల మారణకాండ సాగుతోందనడానికి ఎన్నో సంఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. అయితే నేరుగా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించేటంత శత్రుత్వస్థాయి ఇప్పటికింకా లేదని అణువిజ్ఞాన నిపుణులు చెబుతున్నారు. భారతదేశ కోల్డ్ స్టార్ డాక్ట్రిన్ (చల్లని ప్రారంభ సిద్ధాంతం) ప్రకారం పదాతిదళాలతో శత్రుసేనలను ఎదుర్కొంటాయి తప్ప ఎలాంటి అణ్వాయుధాలకు అవకాశం ఇవ్వరని నిపుణులు చెబుతున్నారు. అయితే మున్ముందు రెండు దేశాలు ప్రతీకారాలు పెంచుకోవడం, ఉద్రిక్తతలు కొనసాగించడం నిత్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది.

రెండు వైపులా తమ లక్ష్యాలను సాధించుకోవడానికి భౌగోళికంగా సైన్యాలు పోరాటం సాగిస్తుంటాయి. అందువల్ల అణ్వాయుధ ప్రయోగం వైపు రెండు దేశాలు మొగ్గు చూపితే ప్రపంచ దేశాలకే సమస్యగా పరిణమించవచ్చు. రెండు దేశాల వద్దనున్న చెరో 160 అణ్వాయుధాలు యుద్ధక్షేత్రంలో వినియోగించవలసి వస్తే స్వల్పశ్రేణి వ్యవస్థలు కూడా కీలకంగా మారతాయి. అంతులేని తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి. సైనిక బలగాలను పెంచుకోవడం, విపరీతంగా నిధులు వెచ్చించడం, ఆయుధాగారాలను ఎప్పటికప్పుడు ఆయుధాలతో భర్తీ చేసుకోవడం ఇవన్నీ తీరని అనర్థాలే. అందుకనే భారత్‌పాకిస్థాన్ సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ప్రపంచ అగ్రదేశాలు సూచనలు ఇస్తున్నాయి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి టి.ఎన్.ఆర్.

# మే 10...తుమ్మల నరసింహారెడ్డి వర్ధంతి



టీఎన్ఆర్ గా జన బాహుళ్యానికి చేరువై, అతి తక్కువ సమయంలో ప్రజాదరణ పొందిన బహుముఖ ప్రజ్ఞుడు తుమ్మల నరసింహారెడ్డి. దర్శకుడు కావాలనుకుని సినీ పరిశ్రమలో కాలూని, కొన్నాళ్లు రచయితగా ఎల్బీ శ్రీరాం వద్ద పని చేసి, తర్వాత మీడియా లోకి వెళ్లి, యూట్యూబ్‌లో తనదైన శైలిలో ఇంటర్వ్యూలు చేస్తూ గుర్తింపు పొందడమే కాకుం డా, ఒక నటుడిగా అవకాశాలు చేజిక్కిం చుకుని, తెలుగు ప్రేక్షకులకు చేరువైన ప్రతిభాశాలి ఆయన. టి. ఎన్. ఆర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఐడ్రీమ్ మీడియాలో "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్.

టి.ఎన్.ఆర్.గా పేరొందిన తుమ్మల నరసింహా రెడ్డి (1976 జనవరి 9 – 2021 మే 10) తెలుగు ఇంటర్వ్యూ హోస్ట్, సినిమా జర్నలిస్టు, నటుడు. "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టి ఎన్ ఆర్" పేరిట ఆయన నిర్వహించిన ఇంటర్వ్యూ సీరీస్ ద్వారా ప్రాచు ర్యం పొందాడు. పలువురు తెలుగు సినీ నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఇతర ప్రముఖులను "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్ " షోలో భాగంగా ఇంటర్వ్యూ చేయ గా వాటిలో పలు వీడియోలు యూట్యూబ్‌లో విశేష ప్రాచుర్యం, ప్రేక్షకుల ఆదరణ, అగణిత వ్యూలు పొందాయి.

తుమ్మల నరసింహారెడ్డి 1976 జనవరి 9న జన్మించాడు. స్వగ్రామం తెలంగాణ లోని నూతన మంచిర్యాల జిల్లా పావునూరు. తండ్రి రాజిరెడ్డి గ్రామ సర్పంచ్ గా మూడు సార్లు ఎన్నికైనాడు. హైదరాబాద్‌లోనిశ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో, వివేకవర్ధిని కళాశాలలో చదువుకుని డిగ్రీ పొందాడు.

టి.ఎన్.ఆర్. దర్శకత్వంపై ఆసక్తితో డిగ్రీ పూర్తికాగానే సినిమా రంగం లోకి వచ్చాడు. 1992లో దేవదాస్ కనకాల వద్ద దర్శకత్వం గురించి నేర్చుకున్నాడు. సినిమా రచయిత ఎల్. బి. శ్రీరామ్ వద్ద సహాయ రచయితగా పని చేశాడు. ఆ తర్వాత టెలివిజన్ జర్నలిస్టుగా పలు టెలివిజన్ ఛానళ్ళలో పని చేశాడు. ఈటీవీలో ప్రసారమైన నేరాలు – ఘోరాలు కార్యక్రమానికి సంబంధించి కొన్ని ఎపిసోడ్స్ కు దర్శకత్వం వహించాడు. ఎన్ టీవీలో క్రైమ్ స్టోరీస్, క్రిమినల్ వంటి కార్యక్రమాలు రూపొందించి నిర్వహించాడు.

ఐడ్రీమ్ మీడియాలో "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్" అన్న ఇంటర్వ్యూ సీరీస్‌లో ఇంటర్వ్యూయర్‌గా తెలుగు సినిమా ప్రముఖులను ఇంటర్వ్యూలు చేశాడు. ఈ కార్య క్రమం లోని పలు ఇంటర్వ్యూలకు యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూలు లభించా యి. 2018 అక్టోబరు నాటికే టిఎన్ఆర్ ఇంటర్వ్యూలకు కోట్ల వీక్షణలు లభించినట్టు పత్రికా కథనాలు.


మొదట్లో దర్శకుడు తేజతో చేసిన ఇంటర్వ్యూ వైరల్ కావడంతో "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్" ప్రారంభమైంది. రామ్ గోపాల్ వర్మ, కృష్ణ వంశీ, విజయ్ దేవరకొండ, మోహన్ బాబు వంటి సినిమా ప్రముఖులతో టిఎన్ఆర్ చేసిన ఇంటర్వ్యూలు బాగా ప్రాచుర్యం పొందాయి. 4 – 8 గంటల సుదీర్ఘ మైన సమయం ప్రేక్షకుల ఆసక్తి కోల్పోకుండేలా టి.ఎన్.ఆర్. పలువురు సినిమా ప్రముఖులను ఇంటర్వ్యూలు చేశాడు. కృష్ణవంశీ, తనికెళ్ళ భరణి వంటివారిని 4 గంటల పైచిలుకు ఇంటర్వ్యూలు చేశాడు. తాను గురువుగా భావించే ఎల్. బి. శ్రీరామ్ తో చేసిన ఇంటర్వ్యూ ఏకంగా 8 గంటల పాటు చేసి రికార్డు సృష్టించాడు.

ఇంటర్వ్యూయర్‌గా ప్రాచుర్యం పొంది, తన ప్రతిభను బహిర్గత పరిచాక, ఆయనకు నటన అవకా శాలు పెరిగాయి. నేనే రాజు నేనే మంత్రి, జార్జ్ రెడ్డి, సుబ్రహ్మణ్య పురం, ఉమామహేశ్వర ఉగ్రరూ పస్య, జాతిరత్నాలు, ది రోజ్ విల్లా, నేడే విడుదల వంటి సినిమాల్లో టి.ఎన్.ఆర్. పాత్రలు పోషించాడు. కమెడియన్ సత్య హీరోగా సందీప్ కిషన్ నిర్మాతగా వివాహ భోజనంబు సినిమాలోనూ నటించాడు టిఎన్ఆర్. సర్కస్ సత్తిపండు, జై భజరంగ్ దళ్ , పిట్టల దొర వంటి ఎన్నో సినిమా లకు సహాయక దర్శకుడిగా పని చేశాడు.

దర్శకుడిగా ఒక మంచి విలువ ఉన్న సినిమాను తీయాలని మదిలో తలచి, అందుకు స్క్రిప్ట్ కూడా రెడీ చేసుకుని, ఆపై కొందరు నటీనటులతో సంప్రదింపులు కూడా జరిపి, కరోనా పాజిటివ్ రావడంతో హాస్పిటల్ లో చేరి, దర్శకునిగా రాణించాలనే కోరిక తీర కుండానే చివరి శ్వాస వరకు పోరాడుతూ కన్ను మూశాడు. సిని మాలలో మంచి మంచి పాత్రలు వేస్తూ తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుంటున్న సమయం లోనే కోవిడ్ కోరలకు బలై, ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందు తూ, కేవలం 46 ఏళ్ళకే టిఎన్ఆర్ 2021 మే 10న తనువు చాలించాడు.

# ప్రజాసేవలో ఘనాపాఠి.. రారెవ్వరు ఆయనకు సాటి...

### – మే 10..జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా



పదవులు పొందడం ద్వారా గౌరవాన్ని కొందరు పొందితే, తాము చేపట్టిన పదవులకే వన్నె తెస్తారు మరి కొందరు. రెండవ కోవకు చెందినవారు కరీంనగర్ రాజకీయ కురువృద్ధులు, ఆరడుగుల ఆజానుబాహుడు జువ్వాడి రత్నాకర్ రావు. స్వార్థ ప్రయోజనాల కోసం పదవులు పొందడం అత్యంత సహజ మైనా, తన ఆశ్రితులైన ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలను, అందించడం కోసమే వివిధ పదవులను చేపడతారని పేరొందిన ప్రజా సేవా తత్ప రుడు రత్నాకర్ రావు. ప్రజలకు తానేమో చేస్తానని నమ్మించి, ఎన్నికలలో గెలిచి, ప్రజలను విస్మరించడం కాక, నిస్వార్థంగా, చిత్తశుద్ధితో, ప్రజల సమస్యలు తెలుసుకుని, వారు కోరకుం డానే వారి సమస్యల పరిష్కా రం కోసం కృషి సల్పే వారే నిజమైన ప్రజాప్రతినిధులని రత్నాకర్ రావు పదే పదే నొక్కి చెబుతూ ఉండేవారు. దినచర్యను కుదించుకుని కృష్ణా, రామా అనుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో, మలి సంధ్య జీవిత కాలాన్ని గడపాల్సిన రత్నాకర్ రావు, జీవిత చరమాంకం లోనూ, జీవితానికి అర్థం, పరమార్థం, స్వార్థం కానేకాదని, దృఢంగా విశ్వసిస్తూ, తుది శ్వాస వరకు, ప్రజల గురించి ఆలోచిస్తూనే ఉండేవారాయన. అందుకే కాబోలు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అలుపెరుగని అవిశ్రాంత శ్రామికునిగా, ప్రజలతో మమేకమై ప్రజలకు సేవలు చేసినా, చేసింది చాలదని, చేయాల్సింది ఇంకా ఎంతో ఉంది అని, ప్రజల మధ్య లేకున్నా, ప్రజల హృదయాల్లో చోటు పొందిన నేతగా, జీవిత చరమాంకం సమయంలోనూ సేవానిరతి స్ఫూర్తిని ప్రదర్శిం చిన గొప్ప మనసు ఆయనది. తొమ్మిది పదుల వయసులో కనీవినీ ఎరగని రీతిలో నిరంతరం తనను కలిసిన వారినీ, ఫోన్ ద్వారా మాట్లాడే వారినీ సమస్యల గురించే ఆరా తీయడం నిత్య విధిగా కలిగి వున్నా రాయన.... 1928 అక్టోబర్ 4వ తేదీన జన్మించి సర్పంచిగా రాజకీయ జీవితం ప్రారంభించి, 2020 మే 10 కన్ను మూసే వరకూ ప్రజా సేవకే అంకితం అయిన ధన్య జీవి.

గ్రామ సర్పంచిగా, జగిత్యాల పంచాయతీ సమితి అధ్యక్షు లుగా, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, ఎఐసిసి సభ్యులుగా, వ్యవసాయ విశ్వ విద్యాలయ పాలక వర్గ సభ్యులుగా, స్వతంత్ర... తర్వాత కాంగ్రెస్ 2సార్లు ఎమ్మెల్యేగా, చివరకు వై యస్ హయాంలో రాష్ట్ర దేవాదాయ స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖల మంత్రిగా ఆయన చేసిన కార్యక్రమాలు, అందించిన సేవలు చిరస్మణీయం.


రత్నాకర్ రావు, 90వ దశకంలో కదలికలు ఇంటికి, చివరకు పడకకే పరిమితమైనా.... పుట్టినూరు అయిన తిమ్మాపూర్, రాజకీయ వేదికైన ధర్మపురి, రాజకీయ ఉన్నతికి చేయూతనిచ్చిన బుగ్గారం, జగిత్యాల నియోజక వర్గాల ప్రజా సమస్యలను తెలుసుకుని, అవసరమైన వారికి ఫోన్లు చేయడం ఆయన నిత్య కృత్యంగా పెట్టుకున్నారు. మరణానికి కొద్ది రోజుల ముందు నిమ్స్ లో, చికిత్స పొందుతున్న సమయంలో... తాజా మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, మాజీ మంత్రి ఈటల రాజేందర్, తదితరులు వేరు వేరుగా కలిసిన సందర్భాలలో, పలు అంశాలను వారి దృష్టికి తెచ్చి, పరిష్కారం చేయాలని కోరారు. హామీలు పొందారు కూడా. తన ఆరోగ్యం గురించి వాకబు చేసి, వైద్యులతో మెరుగైన సేవలను అందించాలని మంత్రులు కోరిన సందర్భాల లోనూ, తన గురించి, ఆరోగ్యం గురించి కాకుండా, ప్రజా సమస్యలు, అవసరాలు, సౌకర్యాల గురించి మాట్లాడిన జువ్వాడి రత్నాకర్ రావు తీరు నాటి మంత్రులను ఆశ్చర్య చకితులను చేసిన నేపథ్యం, ఆయన నిజమైన ఆదర్శ ప్రజా ప్రాతినిధ్య సేవాభావానికి పరాకాష్టగా చెప్పక తప్పదు.

ధర్మపురి ప్రాంత ప్రజలతో విడదీయరాని బంధం, సంబంధం, అనుబంధం కలిగిన జువ్వాడి రత్నాకర్ రావు సేవలకు గుర్తింపుగా, రాజకీయ విపక్షీయులు అయినా, ఇటీవలే ధర్మపురి తాజా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎవరి సాయం కోరకుండా, స్వంత ఖర్చుతో, జువ్వాడి విగ్రహాన్ని తయారు చేయించి, ప్రతిష్టింప చేయించి ప్రారం భించడం విశేషం.

రాజకీయాలంటే సిద్ధాంతం, రాద్ధాంతాలు కాదు. దాని రహస్యమంతా ఆచరణలో సత్ప్రవర్తనలో ఉంది. అవకాశం ఉన్న మేరకు, పరులకు మేలు చేయడమే రాజకీయ జీవిత పరమార్థం. అదే నిజమైన ఫిలాసఫీ. గొప్పతనం గొప్పలు చెప్పుకోవడం, చెప్పించు కోవడం కాదు. గొప్పగా చేసి చూపిస్తేనే గొప్పవారు అవుతారు. "హ్యాట్సాఫ్ టు ద రియల్ పబ్లిక్ సర్వెంట్"....

# మే 10... సిపాయిల తిరుగుబాటు ప్రారంభ దినం

# ప్రథమ స్వాతంత్ర్య సమర చారిత్రక నేపథ్యం.



ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'.

బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది.

ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.1857 మే 10 న మీరట్‌లో సిపాయీలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగు బాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో ముగిసింది.

హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది. యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8 నే.

తిరుగు బాటుకు ముఖ్య కారణం...

1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు.

అయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి.

1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు.

1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్–కీ–సరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. జూన్ 20న గ్వాలియర్లో చివరి ముఖ్య పోరాటం జరిగింది. ఈ పోరాటంలో రాణీ లక్ష్మీబాయి మరణించింది. అయితే చెదురు ముదురు పోరాటాలు 1859 లో తిరుగుబాటు దారులను పూర్తిగా అణచివేసే వరకూ జరిగాయి. నానా సాహిబ్, రావ్ సాహిబ్ పరివారము, తాంతియా తోపే, రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్సింగ్, బీహారులోని రాజపుత్ర నాయకుడైన జగదీష్ పూర్, ప్రాణ్ సుఖ్ యాదవ్ మరియూ రెవారి తదితరులు బ్రిటిష్ వారిని ఎదియించారు.

1857 తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపు. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియమించారు. ఈవిధంగా భారత దేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి రావడానికి తిరుగు బాటు కారణ భూతమయింది..

# జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం చెక్కు అందజేత

**టియుడబ్ల్యూజే ఐజేయు తమకు అండగా నిలిచిందన్న బాధితులు**



నారాయణపేట టౌన్ మే 09(వుదయం ప్రతినిధి) మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా శాఖ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ భవన్లో జరిగిన జర్నలిస్టుల సంక్షేమం-ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం అనే కార్యక్రమంలో నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు యాదగిరి మహేష్( 6 టీవీ) , రాఘవేందర్ ( ఏబీఎన్ ఛానల్) ల ఆకస్మిక మృతి పట్ల జర్నలిస్టు సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ. 1 లక్ష చెక్కును టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ నేతృత్వంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అలాగే విద్యార్థుల చదువు కోసం ప్రతినెల రూ.1000, మృతుని భార్యకు ప్రతినెల రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఐజేయు ఎంతగానో దోహదపడుతుందని కొవిడ్ బారిన పడిన ఎంతోమంది డెస్క్, వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం ఇప్పించడం జరిగిందని, జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో సుమారు 230 మందికి పైగా జర్నలిస్టులతో జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేసి తమ సత్తాను ఋజువు చేశామన్నారు. మాగనూరుకు చెందిన విలేకరి వెంకటపతి కుటుంబానికి కూడా ఇప్పటికే ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఇటీవల మృతి చెందిన ఉట్కూరు మండల ఉర్దూ రిపోర్టర్ కు సైతం వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఈ నెల చివరి వరకు పేట జిల్లాకు చెందిన జర్నలిస్టులకు జర్నలిస్టు కుటుంబాలకు హెల్త్ క్యాంపు నిర్వహించబోతున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎంతో కట్టుబడి ఉందని జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రథమ లక్షమన్నారు. నారాయణపేట జిల్లా చరిత్రలో ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనం ఏర్పాటు చేసి జర్నలిస్టుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టామని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దిశా ఉమ్మడి జిల్లా బ్యూరో చేగూరి నరసింహులు, రఘు గణప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్, విఠోబా తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటి వ్యాధికి పశువులకు చికిత్స లు చేయించాలి

**-విబిఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ విజయ ప్రవీణ్..**



రాయపర్తి మే 9( వుదయం ప్రతినిధి): గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో భాగంగా పర్యవేక్షణ అధికారిని వెటర్నరీ బయోలాజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్, వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం బాలకృష్ణ , డాక్టర్ నాగమణి ఏడి హాజరయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో పశు వైద్య కార్యాలయంలోఎఫ్ ఎం డి ముఫ్త్ యోజన పథకంలో భాగంగా 2030 వరకు గాలికుంటు వ్యాధిని సమూలంగా నివారించడానికి ప్రతి ఆరు మాసములకు ఒకసారి ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలువేయించుకోవాలని రైతులుప్రజలందరూదీనినిసకాలంలోఉపయోగంచుకోగలరని పశు వైద్యాధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ వి శృతి పశు వైద్య సిబ్బంది మక్బుల్, వెంకటయ్య, సుమన్ జిత్ర , గణేష్, కపిల్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల హర్షం

**-టెర్రరిస్టులకు బుద్ధి చెప్పిన ఆర్మీకి సెల్యూట్లి**
**-ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు..**



రాయపర్తి మే 9(వుదయం ప్రతినిధి): టెర్రరిస్టులకు బుద్ధి చెప్పేందుకు ఆపరేషన్ సింధూర్పేరుతో ప్రతీకార దాడులను విజయవంతంగా నిర్వహించిన ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు సెల్యూట్ తెలియజేశారు. గత కొద్ది రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో అమాయకులైన పర్యాటకులపై టెర్రరిస్టులు దాడి చేసి 26 మంది తమ కుటుంబ సభ్యుల ముందే కిరాతకంగా వివక్షణరహితంగా కాల్చి చంపడానికి ప్రతీకారంగా భారత్ ఎయిర్ ఫోర్స్ బార్డర్ లైన్ కు వంద కిలోమీటర్ల లోపు ఉన్న ఉగ్రవాద క్యాంపులే టార్గెట్ గా పాక్ లోని 4 పిఓకే లోని 5 ఉగ్రవాదుల స్థావరాలపై బుధవారం అర్ధరాత్రి మెరుపు దాడి చేసి టెర్రరిస్టు అడ్డలను, మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసి దుండగులను హతమార్చి తగిన బుద్ధి చెప్పడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. సామాన్య ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా వారికి ఎలాంటి నష్టం జరగకుండా ఉగ్ర స్థావరాలపై దాడులు జరపడం అభినందనీయమన్నారు. ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదులకు చావు దెబ్బన్నారు. లాస్కరే తోయిబా నేతలతో పాటు మరికొన్ని ఉగ్రవాద సంస్థల ముఖ్య నేతలు, పెద్ద సంఖ్యలో టెర్రరిస్టులు హతంకావడం హర్షణీయమన్నారు. భారతదేశం ముస్లింలు ఏరి కోరి ఎంచుకున్న మాతృదేశం భారత్ పై తమ ప్రాణాలు అర్పించడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని మరోసారి నిరూపితం అయిందని అన్నారు. గతంలో 1965 లో జరిగిన భారత్ పాక్ యుద్ధాన్ని నేతృత్వం వహించింది. బ్రిగేడియన్ ఉస్మాన్ అయితే ఇప్పుడు జరిగిన జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడిని లెఫ్ట్ నెంట్ కర్నల్ సోఫియా ఖురేషి నేతృత్వం వహించటం భారతదేశ ప్రతి పౌరుడికి గర్వకారణం అని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ టెర్రరిస్టుల పెంచి పోషించే దృష్టి బుద్ధిని విడనాడాలని లేనిచో తగిన మూల్యం చెల్లించకొక తప్పదని హెచ్చరించారు. దేశానికి ఇంకా ప్రమాదం పొంచి ఉన్నందున బార్డర్ ప్రాంతాలలోని ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని గబ్బెట బాబు విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి మే 9 (వుదయం ప్రతినిధి):మండలం పనీష్ తండా, తేట్టె కుంట తండ గ్రామాలలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య బిక్షపతి కూతురు వివాహం,బిఆర్ ఎస్ నాయకులు ఇస్లావత్ విష్ణు కళ్యాణ్ ప్రవళిక వివాహ వేడుకలలో వేడుకలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధుమండల పార్టీ నాయకులు బద్దం వేణు గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ భధ్రు నాయక్, వశపాక కుమారస్వామి, గజవెల్లి ప్రసాద్, సోషల్ మీడియా నాయకులు అశ్రఫ్ పాషా, చందు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# వేపచెట్టుతండాలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు.

**-వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి, బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల.**





ఖానాపురం మే 9 వుదయం ప్రతినిధి. మండలంలోని వేపచెట్టుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లకు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేస్తున్నట్లు తెలుపుతూ లబ్ధిదారులు ప్రభుత్వా నియమ నిబంధనల మేరకు తప్పనిసరిగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు, నాయకులు వీరమనేని సాగర్ రావు, మూడు దేవేందర్, బానోత్ రవి, నరసింహ, వాగ్య తదితరులు పాల్గొన్నారు.

# 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండ

**-బోట్ల చక్రపాణి పిలుపు**



హనుమకొండ, మే 09(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు తీసుకొచ్చి కార్మికులకు ఉరితాలుగా మారుస్తున్నారని వీటిని వెంటనే రద్దు చేయాలని హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈరోజు పరకాల పట్టణంలోని వివిధ రకాల హమాలీలను కలిసి సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు ఆదాం అధ్యక్షత వహించగా చక్రపాణి మాట్లాడుతూ....... అనేక దశాబ్దాలు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ ను బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తుందని యజమానులతో భేరసారాలు ఆడే హక్కు తీసివేస్తుందని ఆయన అన్నారు సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా 8 నుండి 12 గంటలకు పని చేయాలని చెప్తుందని ఆయన మండిపడ్డారు. అలాగే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని దీనివలన జాతీయ సంపదను కొంతమంది కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే వీరికి గుర్తింపు కార్డులు ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ పిల్లల స్కాలర్షిప్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వ సంస్థలలో ఐకెపి వ్యవసాయ మార్కెట్లు సివిల్ సప్లై మార్కెట్ గోదాములు ఎఫ్ సి ఐ లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు హమాలీలు పని ప్రదేశంలో ప్రమాద లో మరణిస్తే 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని అనే కోరారు. 50 సంవత్సరాలు పైబడిన హమాలీలకు 9,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అనే డిమాండ్ చేశారు ఈ సమస్యల కోసం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హమాలి సంఘం నాయకులు సాంబయ్య మోహన్ రాజమౌళి రాజు రమేష్ జంపయ్య తో పాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు

# నూతన వధూవరును ఆచరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం మే 9 (వుదయం ప్రతినిధి) మండలంలోని పలు వివాహ రిసెప్షన్ కు నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు బానోతు అజయ్ మౌనిక, ఎల్లబోయిన శివకుమార్ రవళిపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసిఎ%శీ%ఎన్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ మాజీ డైరెక్టర్ మేకల కుమారస్వామి. మాజీ సర్పంచ్ బాదావత్ బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు భూస అశోక్ యాదవ్, తోటకూరి కుమారస్వామి, శ్రీను, బానోతు కీరునాయక్ బుజ్జి దంపతులు, ఎల్లబోయిన అశోక్ వినోద దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో కీర్తి హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**పిల్లల వైద్యశాల, మహిళలకు ఆరోగ్య సంరక్షణ వైద్య సేవలు : ఎమ్మెల్యే నాయిని**





హనుమకొండ, మే 09(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ నయీమ్ నగర్ సెంటర్ నందు కీర్తి హాస్పిటల్ ను గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ 50 పడకల ఆసుపత్రి నవజాతి శిశు పిల్లల అత్యవసర చికిత్స, మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యుత్తమ 24/7 సేవలు అందుబాటులో ఉండాలని మంత్రి కోరారు. అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు, మహిళలకు ఆరోగ్యమైన చికిత్స అత్యుత్తమ సేవలు అందించే వైద్యశాలగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ ముక్క దిలీప్ కుమార్, తదితర డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటలో నూతన స్విమ్మింగ్ ఫుల్ ప్రారంభోత్సవం.

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్.**



వరంగల్ ఈస్ట్ మే 9 (వుదయం ప్రతినిధి) వరంగల్ వాకింగ్ గ్రౌండ్ దగ్గర నూతనంగా నిర్మించిన వారాహి స్విమ్మింగ్ ఫుల్ ను శుక్రవారం ఉదయం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ,37%డ%38 స్థానిక కార్పొరేటర్స్ బోగి సువర్ణ సురేష్, భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో సెలవు దినాలు కావడం వలన చిన్న పిల్లలకు ఈత నేర్పడానికి ఈ స్విమ్మింగ్ ఫుల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని పిల్లలకు చిన్నతనంలో ఈత నేర్పడం వలన ప్రమాద సమయంలో ఎంతో ఉపయోగం అని ఈ ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యం చింతపట్ల అమర్ నాద్, తడం భరత్ లతో పాటు మార్కెట్ చైర్మన్ బండి జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, నాయకులు కొత్తపెల్లి శ్రీనివాస్, రాజేష్, సంగరాబోయిన చందర్, బొల్లం కార్తీక్ లతో పాటు ప్రజలు, స్థానికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.



కోదాడ టౌన్ మే 9(వుదయం) కోదాడ వాసవి యూత్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సమాజ సేవకై వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. మండు వేసవిలో బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు మునుముందు మరిన్ని కొనసాగించాలని తెలిపారు. దాతలుగా ముందుకు వచ్చిన ఓరుగంటి ధనలక్ష్మి నారాయణ డైమండ్స్ జ్యువెలరీస్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఇ సి ఆఫీసర్ వంగవీటి వెంకట గురుమూర్తి, ఐపీసీ లు పబ్బా గీత, చల్ల విజయ శేఖర్, వంగవీటి లోకేష్, పోలిశెట్టి నవీన్, జగిని ప్రసాద్, డిపివో లు ఇమ్మడి సతీష్ బాబు, బండారి శ్రీనివాసరావు, రీజియన్ ఛైర్మెన్ భరత్ కుమార్, రిజియాన్ సెక్రెటరీ బోనాల సైదారావు, కొండూరు మాధవి, జోన్ చైర్మన్ లు ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి నాగరాజు, గుండా ప్రవీణ్, ఇరుకుళ్ళ చేన్నకేశవరావు,పందిరి సత్యనారాయణ, మరియు వాసవి విజయం క్లబ్ సభ్యులు, వాసవి వనిత క్లబ్ సభ్యులు, రిజైన్ 9 చైర్మన్ పైడిమర్రి సతీష్, పైడిమర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



నారాయణపేట టౌన్ మే 09 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, సూపరిండెంట్ డాక్టర్ రామ్ కిషన్ , డాక్టర్ నరసింహ జీవన్, సి ఎం ఒ డాక్టర్ రాఘవేంద్ర, ప్యాథాలజిస్ట్ డాక్టర్ సుందరీ దేవి, నర్సింగ్ సూపర్డెంట్ సువర్ణ, ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్లో అడ్మిట్ అయిన రక్తసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి, రక్తహీనత గల తల్లులకు, ఎమర్జెన్సీ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ అవసరమయ్యే పేషెంట్ల కొరకు ఉపయోగించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంటుందని, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం లేదన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు అత్యవసర సమయాల్లో రక్తం అందించిన వారికి పునర్జన్మ ప్రసాదించిన వాళ్ళం అవుతామన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వాలంటీర్లకు డోనర్స్ లకు అభినందించారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఇట్టి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఓ ఏ ప్రెసిడెంట్ కవిత, జనరల్ సెక్రెటరీ రాజు, షబ్బీర్, ఓం ప్రకాష్, హనుమంతు, విజయకుమార్, దీక్షిత్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, వి విజయలక్ష్మి, జమున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను పారశీలించిన ఎంపిడిఓ రాజారామ్



సత్తుపల్లి మే 9 (వుదయం ప్రతి నిధి) వేంసూరు మండల పరిధి లోని అడసర్ల పాడు గ్రామం మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్ ఎం ఎం ఎస్ ఎన్ ఆర్ ఈ జీ ఎ యాప్ ద్వారా పనికి వచ్చిన కూలి ఫస్ట్ ఫోటో దిగిన తర్వాత నాలుగు గంటలకు సెకండ్ ఫోటో దిగితేనే హాజరు పడుతుంది రోజువారి కూలి 307 వస్తాయని ఎంపీడీవో రాజారామ్ కూలీలకు తెలిపారు. మే నెలలో ఎండలు విపరీతంగా ఉండడం ద్వారా కూలీలు ఉదయం 5 గంటలకే పనికి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీవో గ్రామపంచాయతీ సెక్రెటరీ టిఎ రజిని ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు

# పాకిస్తాన్ పై యుద్ధంలో విజయం సాధించాలని బుగ్గ ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమం



బెల్లంపల్లి, మే09 (వుదయం ప్రతినిధి) భారత్ - పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని బెల్లంపల్లి కన్నాలలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహి%శీ%చారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి, అన్నదాన ట్రస్టు చైర్ పర్సన్ మసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, ప్రభుత్వ టీచర్ శ్రీరాములు పాల్గొని మాట్లాడారు. పాకిస్తాన్ కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు భారత దేశానికి చెందిన హిందువులను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని అమాయకులను వారి భార్య, కుటుంబ సభ్యుల ముందే విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. భర్తల్ని చంపి మహిళల సింధూరాన్ని దూరం చేయడాన్ని ప్రతి భారతీయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ప్రతీకారం తీర్చుకుంటామని మోడీ హెచ్చరించినట్లుగానే ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ పై యుద్ధం ప్రకటించిందని అన్నారు. ఈ యుద్ధంతో చనిపోయిన కుటుంబాలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, ఆర్మీ జవాన్లకు, భారత సైన్యానికి, దేశ ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదని దేవున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి, ఛైర్పర్సన్ మాసాడీ శ్రీదేవి, శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ జవాన్ వీరమరణం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గడ్డంతండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. జమ్ము కశ్మీర్ రాష్ట్రంలోని సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మురళీ నాయక్ కన్నుమూశారు. మురళీ నాయక్ 2022లో అగ్నివీర్‌లో జవాన్‌గా చేరారు. పాక్-భారత్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రెండు రోజుల క్రితం నాసిక్ నుంచి జమ్ము కశ్మీర్‌కు విధులు నిర్వహించేందుకు మురళీ నాయక్ పిలిపించారు. శుక్రవారం తెల్లవారుజామున పాక్ రేంజర్లు జరిపిన కాల్పుల్లో మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఈ విషయంలో ఆర్మీ అధికారులు తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగిపోయారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను సిఎం చంద్రబాబు నాయుడ పరామర్శించారు. మంత్రి కవిత గడ్డంతండాకు వెళ్లి జవాన్ తల్లిదండ్రులను పరామర్శించారు. ఎపి ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చెక్కును మురళీ తల్లిదండ్రులకు అందజేశారు. జవాన్ మురళీ నాయకు మృతిపట్ల ఎపి సిఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## సరిహద్దు గ్రామాలపై పాక్ బాంబుల వర్షం%ొ% కాల్పుల మోత



ముందు జాగ్రత్త చర్యగా సైరన్లు, బ్లాకౌట్లకు దిగినట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు తగు జాగ్రత్త చర్యల గురించి మైక్‌లలో తెలిపారు. పాకిస్థాన్ నుంచి దాడులు ఉంటాయని అధికారులు ముందుగానే పసికట్టారు. దీనితో ఈ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం వల్ల ముప్పు తప్పింది. డ్రోన్లు ఇతర గగనతలవస్తువులతో నిజానికి పాక్ నాటు దాడికి దిగింది. వీటిని భారతీయ సైన్యం శక్తివంతమైన రీతిలో తిప్పికొట్టింది.

పూంఛ్, రాజౌరీ జిల్లాలపై పాక్ సైన్యం రౌడీ దాడియిజం గ్రామాలపై బాంబుల వర్షం కాల్పుల మోత గ్రామస్తుడి మృతి%ొ%పలువురికి గాయాలు ధీటుగా స్పందించిన భారతీయ సైన్యం ..టక్కర్‌కు బ్రేక్ పూంఛ్ / జమ్మూ : తెగబడిన పాకిస్థానీ సైన్యం శుక్రవారం జమ్మూ కశ్మీర్‌లోని పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో విచక్షణారహిత కాల్పులు జరిపింది. ఇక్కడ గ్రామాలను ఎంచుకుని బాంబులు తూటాల వర్షం కురిపించారు. దీనితో గ్రామస్తుడు ఒక్కరు మృతి చెందారు. ముగ్గురు గాయపడ్డారు. స్థానిక అధికారులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలతో ఇక్కడ పెద్దగా ప్రాణనష్టం జరగలేదు. రెండు రోజులుగా పాకిస్థాన్ ఆపరేషన్ సిందూరకు ప్రతీకారంగా దాడులకు దిగుతోంది. ఈ కాల్పులను భారతీయ సైన్యం అన్ని స్థాయిల్లో తిప్పికొడుతోంది. పూంఛ్ రాజౌరీ జిల్లాల్లోని ఫార్వర్డ్ ప్రాంతాలలో పాకిస్థాన్ దూకుడును సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఎదురుదాడులకు దిగింది. సరిహద్దుల వెంబడి ఉన్న గ్రామాల్లో ఉద్రిక్తత నెలకొంది. పలు చోట్ల పెద్ద ఎత్తున పేలుళు విన్పించాయి. తెల్లవారుజామునే 3.50 నుంచి 4.45 గంటల వరకూ పాక్ బలగాలు కాల్పులకు దిగాయి. కుప్వారా, బారాముల్లా, ఇతర ప్రాంతాలను ప్రత్యేకించి పౌర నివాస సముదాయాలను ఎంచుకుని పాక్ దాడులకు దిగినట్లు వెల్లడైంది. ఈ ఆకతాయి చర్యకు మన సేనలు తగు రీతిలో జవాబు ఇచ్చారు. కాల్పుల్లో గ్రామస్తుడు ఒక్కరు మృతి చెందాడు. అనేక మంది గాయపడ్డారు. మృతుడిని లోరన్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్రార్‌గా గుర్తించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాకిస్థాన్ అతిక్రమణ చర్యలను సహించేది లేదని, దెబ్బకు దెబ్బనే కాకుండా అంతకు మించిన స్థాయిలో తమ నుంచి తగు జవాబు ఉంటుందని ఈ ప్రాంత ఉన్నతాధికారి ఒక్కరు తెలిపారు. పాక్ సేనల కవ్వింపు చర్యల పట్ల ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని, వదంతులను నమ్మవద్దని జమ్మూ ప్రాంత డిసిపి కోరారు. ప్రశాంతంగా ఉండండి, భయాలకు లోనుకావద్దని, ప్రజలకు సైన్యం, పోలీసు భద్రతా బలగాలు పూర్తిగా భరోసాగా నిలుస్తాయని తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యాసంస్థలను మూసివేశారు. పాక్ దుస్సాహస చర్యలను గమనించి సరిహద్దుల వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పెద్ద ఎత్తున తరలించారు. వారికి తగు ఆశ్రయం కల్పించారని ఉన్నతాధికారులు తెలిపారు.

# పాక్ పై బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ ఎటాక్.. 14 మంది సైనికులు మృతి



పాక్ సైనికులపై బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 14మంది పాక్ సైనికులు మృతి చెందారు. పాకిస్థాన్ సైన్యంపై దాడులకు బాధ్యత మాదేనని.. బలూచ్ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగానే దాడులు చేశామని బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ ప్రకటించింది. పాక్‌పై ఆరు దాడులు చేశామని వెల్లడించింది. పాక్ సైనికులపై రిమోట్ కంట్రోల్ బాంబులు, ఆయుధాలు ఉపయోగించామని.. వారి ఆయుధాలు, ఆహారం ట్రక్కులు పేల్చివేసినట్లు తెలిపింది. మొబైల్ టవర్లను ధ్వంసం చేశామని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పై యుద్ధానికి కాలు దువ్వుతున్న పాక్ పై బాంబులతో విరుచుకుపడింది. క్వెట్టాలోని పాక్ ఫోర్సెస్ ఫ్రాంటియర్ కార్ప్స్ హెడ్ క్వార్టర్ పై దాడులు బాంబుల వర్షం కురిపించడంతో పాక్ సైనికులు మృతి ప్రాణాలు కోల్పోయారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక మండల స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు



ఊర్కొండ న్యూస్ 09 (వుదయం ప్రతినిధి) ఎంపీడీఓ కార్యాలయం ఊర్కొండ యందు 11 గ్రామాలకు సంబందించిన సర్వీస్ ఏరియా బ్యాంకు మేనేజర్లు హాజరై రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక కొరకు మండల స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈరోజు ఇంటర్వ్యూలకు మొత్తం 329 మంది దరఖాస్తుదారులు హాజరు కావడం జరిగింది. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో %హదీ×% కల్వకుర్తి, వెల్జాల్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు ఊర్కొండపేట్ బ్రాంచ్ మేనేజర్లు శ్రీ ఈ. కృష్ణయ్య, ఎంపీడీఓ గారు, శ్రీ లక్ష్మణ్ ఎంపీఓ , శ్రీ సంతోష్, ఏపీఎం గారు, శ్రీ రామకృష్ణ, బి సి కార్పొరేషన్ బాధ్యులు, శ్రీ నర్సింహా, ఎపివో, , శ్రీ రవికుమార్, శ్రీ ఖాజా ఎంపీడీఓ కార్యాలయ%శీ% ఊర్కొండ సిబ్బంది,

## పాలెం అటానమస్ డిగ్రీ కళాశాల రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల



నాగర్ కర్నూల్ మే 09(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పి రాములు తమ అధ్యాపక బృందం తో కలిసి శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా.కె. రాజ్ కుమార్, అడిషనల్ కంట్రోలర్ శాంతి ప్రియ, అనురాధ రెడ్డి లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాములు మాట్లాడుతూ విద్యార్థులందరూ రెండవ సెమిస్టర్ లో 43 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను కళాశాల వెబ్సైట్ లో చూసుకోగలరని, మరియు పునః మూల్యాంకనం కొరకు ఈనెల 17 వరకు తమ దరఖాస్తులను కళాశాల లో సమర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడిషనల్ కంట్రోలర్ శివ,లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ నాగరాజు,డాక్టర్ సుష్మ, వెంకటేష్,యాదగిరి,సీనియర్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు

-పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారే



మే 9 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత జౌళి మార్కెటింగ్ శాఖల మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తో కలిసి పర్యవేక్షించారు అనంతరం ప్యాకేజీ నైన్ కింద అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామంలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ తిరిగేషన్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల ప్రగతిని కూడా వారు సమీక్షించారు ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి అనుకున్న సమయానికి రైతులకు నిరంతందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైనికులు.

-భారత సైన్యానికి మద్దతుగా ఆంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు



కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ మాజీ కమిటీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ గుంటుక మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్రుపాలెం,రేమిడిచర్ల మధ్య రాకపోకలకు అంతరాయం పట్టించుకోని అధికారులు

-మురుగునీరు తొలగించి, రోడ్ మరమత్తులు చేసి సురక్షితమైన ప్రయాణంను పునరుద్ధరించాలి
-మద్దాల ప్రభాకరరావు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి



మధిర మే 9 (వుదయం ప్రతినిధి) రేమిడిచర్ల గ్రామం లక్ష్మీ నగర్ కాలనీ వద్ద బ్రిడ్జి వర్క్ నత్తనడకగా పని జరుగుతుంది. నిన్న కురిసిన అకాల వర్షానికి మట్టి అడ్డుగా కట్టా పోయటం వల్ల వర్షపు నీరంతా అక్కడికి చేరి రేమిడిచర్ల ఎర్రుపాలెం కు వ్యవసాయ పనులకు పొలాల్లోకి వెళ్ళుటకు రాకపోకలకు ఆటంకంగా ఉంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వాస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. వర్షపు నీరు చేరి పాదచర్లకు వాహనాలకు ప్రయాణం ఆటంకం కలుగుతున్న ప్రమాదం జరిగే అవకాశం ఉన్న ప్రభుత్వం, ఉన్నత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజల ఆవేదన చెందుతున్నారని. వెంటనే అధికార్లు స్పందించి మురికి నీరుని తొలగించి రాకపోకలకు అనుకూలంగా రోడ్డు మరమ్మత్తులు చేయలని సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎర్రజెండా త్యాగాల వల్ల నియంతత్వం నుండి ప్రజలను కాపాడిన రోజే మే 9

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్



మే 9 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): జర్మనీలో హిట్లర్ పాసిజాన్ని ఎర్రజెండా త్యాగాల వల్ల ఫాసిస్ట్ నియంతత్వం నుండి ప్రజలను కాపాడిన రోజుగా మే 9 మిగిలిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. ఫాసిజం సామ్రాజ్యవాదం వ్యతిరేక దినం గా మే 9 సందర్భంగా సిపిఎం మండల కమిటీ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ ఆనాడు సోవియట్ రష్యాలో విప్లవం విజయవంతం అయిన తర్వాత దాన్ని ఓడించడానికి ఆనాటి పాలకవర్గాలు పెట్టుబడిదారులు పాసిజాన్ని ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. స్టాలిన్ నాయకత్వ న రెండు కోట్ల మంది సోవియట్ యూనియన్ ప్రజలు సైన్యం కమ్యూనిస్ట్ కార్యకర్తలు ప్రాణాలు వడ్డీ పాసిజాన్ని ఓడించి జర్నీలోని నగరానికి హిట్లర్ తరిమికొట్టి అక్కడ ఎర్రజెండా ఎగరేసారని తెలిపారు. మనదేశంలో కూడా రైతులు కార్మికులు వారి సమస్యలపై పోరాడుతుంటే ఆ పోరాటాల మీద వారి హక్కుల మీద సదుపాయాల మీద దాడి పాలకుల దాడి అంతకంతకు అధికమవుతున్నాయని తెలిపారు. ఇలాంటి పాసిస్ట్ ధోరణులకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ప్రజలను చైతన్యం చేస్తూ శ్రామిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీను, మురహరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ మే 9 (వు దయం ప్రతినిధి) పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఇటీవల వెల్దండ మం" రాఘాయిపల్లి గ్రామంలోని రాయకంటి గిరి రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురి కావడం జరిగింది.వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శుక్రవారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన (అరవై వేల రూపాయలు) 60,000 రూపాయల చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,చంద్రమోహన్ రెడ్డి,మాజీ మండల్ %ఎతీం% పార్టీ అధ్యక్షులు జోగయ్య, మధుసూదన్ రెడ్డి,కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి,కొండల్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,జంగ్లీ ఆనంద్,ప్రవీణ్,శ్రీనివాసులు,రాజేంద్రప్రసాద్,రాజు,రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# పొలంలో దొరికిన పాక్ మిస్సైల్ భాగం



మే 9 (వు దయం ప్రతినిధి) పరీక్షకు పంపించిన అధికారులు హెూషియార్‌పూర్ (పంజాబ్) : భారత సైనిక బలగాల అధునాతన సాంకేతిక ఆయుధ వ్యవస్థలతో కుప్పకూల్చిన పాక్ క్షిపణి శకలం లభ్యం అయింది. గాలింపు చర్యల్లో భాగంగా సిబ్బందికి క్షిపణి భాగాలను పోలిన ఓ వస్తువు దొరికిందని అధికారులు శుక్రవారం తెలిపారు. ఉన్నట్లుండి పంజాబ్‌లోని అత్యంత కీలకమైన స్థావరాలను ఎంచుకుని పాక్ తన వైమానిక దాడులు ముమ్మరం చేసింది. వీటిని అంతే వేగంగా స్పందించిన భారతీయ సైన్యం తిప్పికొట్టింది. ఈ క్రమంలో కూలిన క్షిపణి భాగాలను హెూషియార్‌పూర్ ప్రాంతంలోని కామాహి దేవి గ్రామం వద్ద పొలాల్లో గుర్తించారు. ఇవి ఇనుప ముక్కలని, వీటిని క్షిపణి భాగాలని తాము భావిస్తున్నామని హెూషియార్‌పూర్ జిల్లా ఎస్‌పి ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ వస్తువును పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నారు. గురువారం పాకిస్థాన్‌కు చెందిన పలు క్షిపణులను భారతీయ ఆయుధ పాటవంతో దెబ్బతీశారు. ఏకంగా దూర ప్రాంతంలోని లాహెూర్ వరకూ పాక్ యుద్ధ విమానాలను వేటాడుతూ వెళ్లిన మన సేనలు లాహెూర్ వాయుసేనకు చెందిన కీలకమైన ఆయుధ వ్యవస్థను దెబ్బతీశాయి. క్షిపణి భాగాలు దొరికిన చోటుకు ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తరలివచ్చింది. నమూనాలను సేకరించింది. వీటిని తమ వెంట తీసుకుని వెళ్లారు. వీటి ఉనికి గురించి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతారు. అటు జమ్మూ కశ్మీర్ ఇటు పంజాబ్‌లోని పలు ప్రధాన నగరాలను, భారత సైనిక కీలక విభాగాలు ఉండే కేంద్రాలను ఎంచుకుని పాక్ సైన్యం దాడులకు దిగింది. వీటిని భారతీయ సైన్యం చిత్తు చేసింది. అనేక విధాలుగా అత్యంత సున్నితమైన ప్రాంతాలు అమృత్‌సర్, జలంధర్, హెూషియార్‌పూర్ ఇతర చోట్ల పాక్ సేనలు వ్యూహాత్మక దాడులకు దిగుతున్నాయి. దీనితో ఇంటలిజెన్స్ వర్గాల ముందస్తు సమాచారాన్ని క్రోడీకరించుకుంటూ భారత త్రివిధ బలగాలు ఇప్పుడు ఎప్పటికప్పుడు పలు జాగ్రత్తలు తీసుకుంటూ దాడులను తిప్పికొట్టడమే కాకుండా ఎదురుదాడులకు కూడా దిగుతున్నాయి.

# పలు పథకాలను పరిశీలించిన

-అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్



కొండపాక మే 09 (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని గ్రామాలలో పర్యటిస్తూ పలు ప్రభుత్వ పథకాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్. శుక్రవారం రోజు జప్తినాచారం గ్రామంలోని ఐకేపీ సెంటర్ కు వెళ్లి అక్కడ జరుగుతున్నా వరిధాన్యం కొనుగోళ్లను, అనంతరం ఆన్లైన్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకుంటూ అక్కడి రికార్డులను పరిశీలించారు. రైతులకులఎలాంటిఇబ్బందులుఎదురవకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. కళ్ళాల్లోని వడ్ల కుప్పల మధ్య కాలినడకన తిరుగుతూ రైతులతో ముచ్చటించారు, వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద కరెంటు సదుపాయం లేదని హమాలీలు తెలుపగా వెంటనే కరెంటు సదుపాయం కల్పించి బల్బులువేయాలని అక్కడి బాధ్యులకు సూచించారు. వరి ధాన్యంసేకరణ లో భాగంగా అక్కడ మంచినీరు అందుబాటులో ఉంచినందుకు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వెలికట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లసర్వేలో గుర్తించిన లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకానికి వచ్చిన దరఖాస్తుల వివరాలు, వాటి విషయంలో ఏ ఏ చర్యలు తీసుకోవాలనే విషయం లో ఎంపీడీవో, ఎంపిఒ లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ దిలీప్ నాయక్ , ఎంపీడీవో వెంకటేశ్వర్లు,ఎంపీవో మల్లిఖార్జును ఐకేపీ ఏపీఎం ముగ్గం అలీ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులు రాణి, నరసింహులు, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలి.

-కూలీల కొరతతో ప్యాడి క్లీనర్లతో ధాన్యాన్ని శుభ్రం చేయలేమని జెసికి తెగే చెప్పిన రైతులు.
-మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశం.
-రబీ సీజన్లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని ప్రభుత్వ%శీ% అంచనా అంచనాకు మించిన ధాన్యం వచ్చే అవకాశం.
-జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.
-నేటి వరకు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు.
-ఇప్పటివరకు సుమారు 30 నుంచి 40 కోట్ల ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమయ్యాయి.
-రైతుల ధాన్యం తడవకుండా కొనుగోలు ఇన్చార్జులు పట్టాలని సమకూర్చాలి.
-అదనపు కలెక్టర్ సంధ్యారాణి.



ఖానాపురం మే 9 (వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వ%శీ% రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి వస్తుందనుకుంటే అంచనాలకు మించిన ధాన్యం రైతుల నుండి వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలోని కొనుగోలు కేంద్రంతో పాటు బుధరావుపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, సివిల్ సప్లై డిటి సంధ్యారాణి, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రీస్టార్ట్ శ్రీనివాస్ తో కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రైతులను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసిన వరి ధాన్యంలో ఎలాంటి తరుగు లేకుండా బస్తా వెయిట్ వేసి కొనుగోలు చేస్తారని రైతులకు అదనపు కలెక్టర్ తెలుపుతూ, మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెనివెంటనే కొనుగోలు ఇన్చార్జులు తక్షణమే కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని అదనపు కలెక్టర్ కొనుగోలు ఇంచార్జ్ ను ఆదేశించారు. ఇప్పటివరకు ట్రాన్స్పోర్ట్ లారీల కొరతగాని గన్ని బ్యాగుల కోరతగాని లేదని అదనపు కలెక్టర్ తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని రైతుల ద్వారా 40వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలుపుతూ రైతుల ఖాతాలో 30 నుంచి 40 కోట్ల వరకు జమ అయ్యాయని బోనస్ ఇప్పటివరకు రైతుల ఖాతాలో జమ కాలేదు కానీ త్వరలోనే రైతుల ఖాతాలో బోనస్ జమవుతాయని అదనపు కలెక్టర్ రైతులకు కొనుగోలు ఇన్చార్జిలకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రబీ సీజన్లో రైతుల వద్ద నుండి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తుందని అంచనా వేయగా అంచనాకు మించిన ధాన్యం రైతుల నుండి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుపుతూ అందుకు తగిన ఏర్పాట్లను చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పలువురు రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కూలీల కొరత అధికంగా ఉండడంతో ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రం చేసే పరిస్థితి లేదని ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని వాతావరణ మార్పుతో ఆగమయ గోచరంగా రైతుల పరిస్థితి ఉందని ఇప్పటికే రైతులు వడగల వర్షాలతో చాలా నష్టపోయామని ప్రభుత్వ నియమ నిబంధన మేరకు రైతులు పండించిన వరి ధాన్యమును కొనుగోలు చేయాలని ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసే పరిస్థితి లేదని పలువురు రైతులు అదనపు కలెక్టర్కు తెగేసి చెప్పారు. రైతులను నష్టపెట్టాలని ఆలోచన ప్రభుత్వానికి లేదని రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తుందని రైతుకు అండగా ప్రభుత్వం ఉంటుందని రైతులకు అదనపు కలెక్టర్ తెలుపుతూ, రాయపర్తి, వర్ధన్నపేట మండలంలోని వరి ధాన్యం కొనుగోలు చివరి దశకు వచ్చాయని తెలుపుతూ, నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నాయని తెలుపుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు జాగ్రత్తలను అధికార యంత్రాంగంగాని కొనుగోలు ఇన్చార్జులు తీసుకుంటున్నారని తెలుపుతూ, వాతావరణ మార్పుతో చాలావరకు రైతులు ఆగమయ్య గోచారంగానే ఉన్న విషయం ప్రభుత్వాన్ని కూడా తెలుసు అని తెలుపుతూ వరి ధాన్యం తడవకుండా సంబంధిత కొనుగోలు ఇంచార్జిలు రైతులకు పట్టాలను సమకూర్చాలని జెసి ఆదేశిస్తూ ఎక్కడైనా అనుకోకుండా వరి ధాన్యం తడిస్తే వెంటనే ప్రభుత్వ మద్దతు ధరతోనే కొనుగోలు చేయాలని కొనుగోలు ఇంచార్జ్ లకు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో అంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ రాజారేణుక, ఏఆర్ఐ స్వామి, మ్ఆర్ఐ గాయత్రీ, ఏవో భోగ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు రికార్డ అసిస్టెంట్లు రవి, స్వామి, సుధాకర్ సొసైటీ సిబ్బంది వినయ్, వీరేష్, రైతులు బోడ పూలునాయక్, తోటకూరి రాజు, కందుల సాంబయ్య, గాజ రవి, పెంతల కొమరయ్య, సారంగం తోపాటు తదితర రైతులు హమాలీలు కొనుగోలు ఇన్చార్జులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

-ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ముధోల్, మే9 (వుదయం ప్రతినిధి) తానూర్ మండలంలోని వడ్గావ్ గ్రామంలో హనుమాన్ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన, కళాశారోహణ మహొత్సవ వేడుకల్లో ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలని కోరారు. ఆలయ కమిటీ ఆయనను స్వాగతించి శాలువతో సత్కరించారు. ఆయనతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు ఉన్నారు

# పేటలో వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం



నారాయణపేట టౌన్ మే 09(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ కమిటీ ఆధ్వర్యంలో వేసవి ఉచిత క్రికెట్ శిక్షణా శిభిరం మహబూబ్ నగర్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజశేఖర్ ప్రారంభం చేశారు. క్రీడాకారులకు జంబు కిట్టు ,మ్యాట్, బ్యాట్లు, క్రీడా సామాగ్రి అందజేశారు. హెచ్సీఏ మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ క్రికెటర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జె సురేష్ కుమార్, డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి క్రికెట్ నెట్ లను ప్రారంభించారు. సేవా భారతి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఈ శిబిరం ద్వారా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. డిస్టిక్ కార్యదర్శి రమణ రాబోయే కొద్ది రోజుల్లో టోర్నమెంట్స్ లలో పాల్గొనాలని క్రీడాకారులను కోరారు. ఈ క్రికెట్ శిక్షణ శిబిరానికి 9 నుంచి 23 సంవత్సరాల వయసున్న బాల బాలికలు మొత్తం 125 క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. క్రీడాకారులకు అరటిపళ్ళు ,బిస్కెట్లు సమకూరుస్తున్నట్లు కమిటీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ అబ్దుల్లా, నర్సింలు ,అశోక్ రెడ్డి ,చెన్నారెడ్డి, రెహమాన్, ఆఫీస్ ,అజయ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సి పి ఎస్ రద్దు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలి



కోదాడ టౌన్ మే 9(వుదయం) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింప చేయడం వలన ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని టీఎస్ సి పి ఎస్ ఇ యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేస్తే ప్రతినెలా ప్రభుత్వం చందా రూపంలో చెల్లించ వలసిన సొమ్ము రూ. 300 కోట్లు మిగులుతుందని, ఈ సొమ్మును ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడానికి వీలుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేయడం వలన ప్రభుత్వానికి ఆర్థిక భారం లేదని, ఆదాయం మిగులుతుందని రాష్ట్ర జేఏసీ నేతలు ,సిపిఎస్ సంఘం నాయకులు త్రీ సభ్య కమిటీకి వివరించినట్లు తెలిపారు.

# అంజన్నస్వామికి సూర్య చక్రం వితరణ





రామకృష్ణాపూర్/మే 09 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ బి జోన్ సెంటర్ శ్రీ విజయ గణపతి దేవాలయం లో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ భక్తులు అంజన్న స్వామి వారి సన్నిధిలో నిత్యం తిరుగుతూ ఉండే శ్రీ సూర్య చక్రం అలంకరించడం జరిగింది. హనుమాన్ భక్తులు ఐనటువంటి అంజన్న మాలధారణ వేసే గోవిందుల రమేష్, స్వామి ఇరువురు కలిసి ఎంతో శ్రమించి ఈ సూర్య చక్రం రూపకల్పన చేయడం జరిగింది. శ్రీ ఆంజనేయ స్వామి వారి మీద ఉన్న భక్తి శ్రద్ధలతో రామకృష్ణాపూర్లో తొలి సారిగా ఈ సూర్య చక్రం స్వామి వారికి అలంకరించడం జరిగిందని వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమం ఆలయ అర్చకులు శ్రీ రాంపెల్లి సతీష్ శర్మ, ప్రవీణ్ శర్మ, హనుమాన్ మాలధారణ స్వాములు దురిశెట్టి రవి,ముద్దసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాభూమి మాకే చెందాలి

సోలార్ పవర్ ప్లాంట్ ముందు రైతుల ధర్నా




వెల్దండ మే 9 (వు దయం ప్రతినిధి) మా పేరు మీద ఉన్న పట్టా భూమి మాకే చెందాలని శుక్రవారం రాచూరు శివారులోని అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ ముందు రైతులు మల్లమ్మ రాములు కొందరు రైతులతో కలిసి ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మల్ల మ్మ రాములు విలేకరులతో మాట్లా డారు.. రాచూర్ శివారులోని సర్వే నెంబర్లు 238,239 లలో 3-30 గుంటల భూమి మా పేరు మీద ఉందని,మా భూమి మాకు ఇవ్వకపోతే ఆత్మహ త్య చేసుకుంటామని,ఆవేదన వ్యక్తం చేశారు. 2006 వ సంవ త్సరంలో రాచూర్ గ్రామానికి చెందిన కొందరు రైతుల దగ్గర భూమి కొన్నమని ఆ తర్వాత మాకు తెలియకుండా మా భూమిని కొందరు మోస పూరిత కాగితాలతో అమ్ముకుని మోసం చేశారని అన్నారు.ప్రస్తుతం మా భూమి అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ వారి ఆధీనంలో ఉందని,ప్రస్తుతం చట్ట ప్రకారం పాసు పుస్త కాలు మా పేరు మీద ఉన్నాయని తెలి పారు. అధికా రులు గ్రామ పెద్దలు న్యాయం చేయాలని కోరారు.

# సాక్షి ఎడిటర్పై దాడిని తీవ్రంగా ఖండించిన పాత్రికేయులు

-హనుమకొండ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసన



హనుమకొండ, మే 09(వుదయం జిల్లా ప్రతినిధి) : సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా దాడులు జరిపి, శోధనలు నిర్వహించిన చర్యలను పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. పత్రికా స్వేచ్ఛను కాలరాసే విధంగా ఏపీ పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఏపీ ప్రభుత్వ తీరుపై ఆయా సంఘాల నాయకులు మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సాక్షి పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ),టీయూడబ్ల్యూజే (143), గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని ఏపీ పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించేలా ఏపీ పోలీసులు వ్యవహరించారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించిన వారు, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని హితవు పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి గడ్డం రాజిరెడ్డి, ఎడిషన్ బాధ్యులు లింగయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్,టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ, పి. వేణుమాధవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,టీయూడబ్ల్యూజే (143) అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్, నాయకులు వాంకె శ్రీనివాస్, పిన్నా శివకుమార్, అల్లం రాజేష్ వర్మ,సదానందం, సాయిరాం, తిరుపతి, గొట్టే వెంకట్, సంపేట వెంకటేశ్వర్లు, వరప్రసాద్,డెస్క్ జర్నలిస్టులు మహేష్, ఓంకార్, సీనియర్ జర్నలిస్టులు అల్వాల సదాశివుడు, కోలా కృష్ణకుమార్ రెడ్డి, అహమ్మద్ , బత్తిని రాజేందర్, అబ్బు వెంకట్ రెడ్డి,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వివిధ మండలాల రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై, తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# డాక్టర్ విమల్ రాజ్ మాథుర్ కు గ్లోబల్ ఏపెక్స్ అవార్డు

– మీడియా, సంస్కృతి, సృజనాత్మక రంగాల కోసం ఐదు వేల కోట్ల పెట్టుబడి



హైదరాబాద్, మే 9, 2025: గ్లోబల్ బిజినెస్, ఆవిష్కరణలు, సాంస్కృతిక రంగాలలో చేసిన విశేష కృషికి గ్రాడియెంట్ ఇన్ఫోటైన్మెంట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్ గ్లోబల్ ఏపెక్స్ అవార్డ్ 2025 పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల నిర్వహించిన వేడుకలో ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలో ఐదు వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నామని చెప్పారు. ఈ పెట్టుబడి మీడియా, సంస్కృతి, సృజనాత్మక రంగాల కోసం ఉపయోగించనున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరెంజ్ ఎకానమీ ఆలోచనకు ప్రేరణగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశ సాంస్కృతిక రంగ అభివృద్ధికి ఇది దోహదం చేయనుందన్నారు. ఈ పెట్టుబడి మెరుగైన మీడియా వ్యాపారాలు, గ్లోబల్ స్టోరీ టెల్లింగ్, సృజనాత్మక పరిశ్రమల ప్రోత్సాహంపై దృష్టి పెట్టనుందన్నారు. భారత ఆరెంజ్ ఎకానమీ మన తదుపరి అభివృద్ధి విప్లవానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. దీనిలో భాగం కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గ్రాడియెంట్ ఇన్ఫోటైన్మెంట్ లిమిటెడ్ ప్రస్తుత విలువ రూ. 3.5 బిలియన్లు అన్నారు. సినిమా, ఓటీటీ, సంగీతం, డిజిటల్ వేదికలపై తన కార్యకలాపాలను విస్తరించిందని పేర్కొన్నారు. కంపెనీ పాన్ ఇండియా చిత్రం 'అభయా' మహిళ సాధికారతకు ప్రాధాన్యం ఉన్న చిత్రంగా నిలవనుందన్నారు. గ్రాడియెంట్ ఏషియన్ ఫ్యాషన్ టూర్ – ఇండియా ఎడిషన్ ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్, ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఇన్నోవేషన్ అటాషే మాయా షెర్మన్, గాంబియా రిపబ్లిక్ రాయబారి ముస్తాఫా జవారా పాల్గొన్నారు.

# టీయుడబ్ల్యూజే (హెచ్-143) మండల నూతన కార్యవర్గం ఎన్నిక



చిట్యాల మే 09 (వుదయం ప్రతినిధి)బీ నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండల టీయుడబ్ల్యూజే (హెచ్-143) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జరిగిన ఆసంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిట్యాల మండల అధ్యక్షుడిగా కారంపూరి మధు (హెచ్ఎంటీవీ),ఉపాధ్యక్షుడుగా బొడిగె విజయ్ కుమార్ (వార్త రూరల్), ప్రధాన కార్యదర్శిగా వాసా రామ్మోహన్ (వార్త టౌన్),కోశాధికారి గా చెన్నోజు చంద్రశేఖర్ (ప్రజాజ్యోతి) కార్యదర్శిగా అంతటి శ్రీను (టీవీ9) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు,చిర్రబోయిన మల్లేష్, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు యూనియన్ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు మధు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ యూనియన్ ని అందరి సహకారంతో బలోపేతం చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన యూనియన్ ప్రతినిధులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జిట్టా నరేష్,కొల్లోజు శ్రీకాంత్,మెండె వెంకన్న, రేగొండ వేణుమాధవ్, గుండ్లపల్లి వెంకన్న, చెరుపల్లి శ్రీనివాస్, మూడ వెంకటాద్రి, కాలిన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలి

-ఆర్ కె పి పట్టణ ఎస్ఐ రాజశేఖర్



రామకృష్ణాపూర్/ మే 9 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయత్రం వాహనాల్ని తనిఖీ చేస్తుండగా రోడ్ కి వ్యతిరేక దిశ లో వచ్చిన వాహనాల్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందనీ అట్టి వాహన దారులకి కౌన్సెలింగ్ ఇచ్చి ఫైన్ వేయటం జరిగిందనీ ఎస్ఐ రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమానాలని అతిక్రమించి ప్రమాదాలకు కారణం అయ్యే వారి పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టి పరిశుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి,09 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టి పరిశుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీలోని వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు వార్డులలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, సేకరించిన వ్యర్థాలలో ఉపయోగపడే వాటిని వేరు చేసి కంపోస్ట్ షెడ్డుకు తరలించి సేంద్రియ ఎరువు తయారీకి వినియోగించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగుకాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వార్డులలో నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు మరింత నీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా నీటి ట్యాంక్లు ఏర్పాటు చేసి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టిక, మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పురోగతి వివరాలను పరిశీలించారు. ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. వేసవి అయినందున మున్సిపల్ పరిధిలోని వార్డులలో గల ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించాలని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర టీడీపీ శ్రేణులు భారత ప్రభుత్వం సైనికులకు మద్దతుగా భారీ ర్యాలీ



మధిర, మే 9 (వుదయం ప్రతినిధి) పాక్ దుష్ట చర్యలను ఎదుర్కొంటున్న భారత ప్రభుత్వం, భారత సైనికులకు మద్దతుగా జై భారత్ జై జై భారత్ పాకిస్థాన్ మూర్దాబాద్ అంటూ నినాదాలు ఇస్తూ మధిర పురవీధుల్లో ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతనభారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ జరిగిన సమావేశం లో మధిర అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వ రు గుత్తా సీతయ్య,నాయకులు చేకూరి శేఖరబాబు వేమూరి సునీల్ కుమార్ మల్లాది హనుమంతరావు మర్నీడు పుల్లారావు చెరుకూరి కృష్ణారావు వంగాల రామకోటి గద్దల ప్రకాశరావు కోనేరు రాణి మన్నెపల్లి రత్నకుమారి పార్వతి నూతనంగా ఎన్ని కయిన వార్డ్ ల గ్రామాల కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పెహల్గాం లో అమాయక పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో అమరులన వారికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడమైనది.

# అమర వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించిన దాసి నాగరాజు.



కుత్బుల్లాపూర్, మే 9,(వుదయం ప్రతినిధి),దేశ ప్రజల రక్షణ కోసం వారి ప్రాణాలను తృణప్రాయంగా దేశ రక్షణలో భాగంగా ప్రాణాలు అర్పిస్తున్న వీర జవానులు అందరికీ హృదయ పూర్వక నివాళులు అర్పిస్తూ వారి త్యాగం ఊరికే పోదని దేశ ప్రజల ఆత్మల్లో వారు ఎప్పటికి సజీవంగా నిలిచి ఉంటారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో ఇటీవల యుద్ధంలో అమరులైన వీర జవానులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ పాకిస్తాన్ భారత్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇటీవల మరణించిన ప్రతి ఒక్కరికి సద్గతులు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, ఉగ్రవాదుల స్థావరాలపై క్షిపణుల దాడిని చేసి వారిని మట్టుపెట్టిన త్రివిధ దళాల సాహసాలను మనం నిరంతరం గుర్తించుకోవాలని వారికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేయవలసిన అవసరం ఉందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలో తొక్కి కవ్వింపు చర్యలకు పాల్పడుతూ సామాన్య ప్రజల ప్రాణాలను హరిస్తున్న పాకిస్తాన్ కు గట్టి జవాబును చెప్తూ 1947 లో నెహ్రూ చేసిన తప్పిదం వల్ల కోల్పోయిన న్యాయ బద్దంగా భారతదేశానికి చెందిన పాక్ ఆక్రమిత కాశ్మీర్ మన దేశంలో కలవాలని ఆ దిశగా భారత సైన్యం విజయం సాధిస్తుందని తెలిపారు. త్రివిధ దళాల సైనికులకు పేరు పేరున పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. జై జవాన్, భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఝాన్సీరాణి, కార్యవర్గసభ్యులు కిరణ్, కమలాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.





ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, మండలం మాదారం గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత జౌళి మార్కెటింగ్ శాఖల మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు. స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణతోకలిసి పర్యవేక్షించారు అనంతరం ప్యాకేజీ నైన్ కింద అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామంలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ తిరిగేషన్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల ప్రగతిని కూడా వారు సమీక్షించారు ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి. అనుకున్న సమయానికి రైతులకు నిరంతందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు వనమా గాంధీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్స వెంకటే, ఇరిగేషన్ అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు...

# నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన



జన్నారం, మే 9(వుదయం విలేకరి) సాక్షి ఎడిటర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఎలాంటి నోటీసు లేకుండా విజయవాడలోని సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసులు తీరును నిరసిస్తూ శుక్రవారం రోజున జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మండల జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య మాట్లాడుతూ నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్న కారణంగా జర్నలిస్టులను భయపెట్టి అదుపులో పెట్టుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్ భాగంగా బలవంతంగా ఇంట్లో చొరబడి తనిఖీలు చేయడం సరి కాదన్నారు. ఏపీలో జర్నలిస్టులపై మొదలైన పోలీస్ వేధింపులను తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు లింగన్న గౌడ్,కొత్త వేణుగోపాల్,పి.సత్యం,జాడి వెంకట్,గోనె సత్యం,శీల చంద్రశేఖర్,సాక్షి విలేఖరీ సతీష్,రమేష్,ప్రశాంత్,మహేష్,కే.శివరామకృష్ణ, గుండ పవన్,పర్ల శంకర్,ఐలవేని నరసయ్య పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



బెల్లంపల్లి, మే9, (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం మల్కపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, తహశిల్దార్ భోజన్న లతో కలిసి సందర్శించి వరిధాన్యం పరిశు భ్రత యంత్రం, తేమ శాతంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. మందమర్రి మండలం అందుగులపేటలోని వాసవి రైస్ మిల్లును సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం లోడును తక్షణమే దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ



వెల్దండ మే 9 (వు దయం ప్రతినిధి) హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న వెల్దండ మండలం కో ట్ర ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు రోడ్డు భద్రత లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ సార్ ఆదేశాల మేరకు కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి సార్ ఆధ్వర్యంలో మరియు వెల్దండ %ూ×% కురుమూర్తి, కల్వకుర్తి ,చారకొండ, వంగూరు, ఊరుకొండ పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు మరియు వారి సిబ్బంది తో కలిసి దాదాపు 50 మంది పోలీస్ సిబ్బంది తో తనిఖీ చేపట్టగా తాగి వాహనం నడిపిన 2, లైసెన్సు లేని 8, ఇన్సూరెన్స్ లేని 17 నెంబర్ ప్లేట్లు లేని 13వాహనాలను మొత్తం 40 వాహనాలను(బైక్ లు 27, %ఝితీ శ్రీబ% 11,ఇతర వాహనాలు 2) సీజ్ చేశారు ఇట్టి వాహనాలపై కేసులు నమోదు చేసి వాహన యజమానులను, డ్రైవర్లను కల్వకుర్తి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు ఈ సందర్భంగా పోలీసు వారు కల్వకుర్తి సబ్ డివిజన్లోని అన్ని గ్రామాల వహనదారుల కు సూచించారు ఎవరైనా సరైన పత్రాలు లేకుండా, నడిపిన తాగి, లైసెన్స్ లేకుండావాహనాలు నడిపిన, మైనర్ లకు వాహనాలు ఇచ్చిన అట్టి వాహనాలు సీజ్ చేయబడును అదేవిధంగా వాహన యజమానుల పైన కేసులు నమోదు చేయబడును కావున ప్రజలందరూ తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించి మీ యొక్క విలువైన ప్రాణాలను అదేవిధంగా ఎదుటివారి ప్రాణాలను కాపాడు కోవాలని సూచించారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిట వరం.

**-8 లక్షల ఎల్ఓసి అందజేత...**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన గిద్దె రాజయ్య కూతురు స్వేచ్ఛ వినికి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందిపడుతూ ఉండగా గ్రామ మాజీ సర్పంచ్ చందా రజిత శేఖర్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ కోటి ఈఎన్టీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 8 లక్షల రూపాయల ఎల్ఓసి నీ స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు శుక్రవారం జగిత్యాలలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సమస్య తెలిసిన వెంటనే స్పందించి 8లక్షల ఎల్ వో సి మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు స్వేచ్ఛ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఆన్లైన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు వారి సమాచారం తెలుసుకోవచ్చు మొబైల్ కు సంక్షిప్త సమాచారం అందుతుందని ఆన్లైన్ వ్యవస్థ తీసుకురావడం ద్వారా ఎలాంటి అవకతవకలకు చోటు ఉండదని లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతా నెంబర్ పై చెక్కు వస్తుందన్నారు ఆరోగ్య శ్రీ లో అదనపు వ్యాధులను చేర్చి పేద మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్య చికిత్స కోసం అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బోడ్ల జగదీష్ మహేశ్వర్ రావు ప్రభాత్ సింగ్ ఠాగూర్ ఏనుగుల రాజు రవి శంకర్ జంగిలి శశి తదితరులు పాల్గొన్నారు

# భారత ప్రభుత్వానికీ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**-రాజకీయాలకు అతీతంగా సంఘీభావ ర్యాలీ**
**-భారత సైనికుల సేవలు వెలకట్టలేనివి**
**-పాకిస్థాన్ ఓ విఫల దేశం**
**-భారత సైన్యానికి మద్దతుగా భారీ ర్యాలీ**
**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




ధర్మపురి, పాకిస్తాన్ తో యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, దేశ ప్రజలంతా భారత సైనికులకు వెన్నుదన్నుగా నిలబడి ఉన్నారని వారి సేవలు వెల కట్టలేనివనీ, ఆపరేషన్ సిందూర్ కు ఏఐసిసి, తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భారత్ సైన్యానికి సంఘీభావం గా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు భారీ సంఘీభావ ర్యాలీనీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జాతీయ జెండాలను పట్టుకొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీనీ ముందుకు సాగారు. అనంతరం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో అమాయక భారతీయులను పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్చి చంపిన సంఘటన యావత్ భారతీయులను కలిచివేసిందనీ ఈ ఘటన ను తీవ్రంగా ఖండిస్తు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన సైనిక చర్యకు ఏఐసిసి అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే,,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించిందని కేంద్ర ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా వేము అండగా ఉంటామని, తీవ్రవాదులను పోషించుకుంటూ దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన సైనిక చర్యను హర్షిస్తున్నామని,భారత దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని,ఎటువంటి చర్యలు తీసుకున్న దానికి మా మద్దతు ప్రకటిస్తామని,భారత దేశం వైపు కన్నెత్తి చూడటానికే పాకిస్థాన్ కి వెన్నులో వణుకు పుట్టే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్,నాయకులు సంఘన భట్ల దినేష్,వేముల రాజు, చిలుముల లక్ష్మణ్, తాటిపర్తి శోభా రాణి,చీపురు శెట్టి రాజేష్ ,కట్ట సుధాకర్,గాజు భాస్కర్, యాదగిరి శేఖర్ రావు,జె.సుముఖ్ ,ఎండి రఫీయోద్దిన్, ఎండి షబ్బీర్, ఎండీ జహంగీర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి బిజెపి డిమాండ్.

**బిజెపి మండల అధ్యక్షుడు అశోక్.**



ఖానాపురం మే 9 (వుదయం ప్రతినిధి) ఏప్రిల్, మే నెలలో కురిసిన వడగళ్ల వర్షాలు గాలి బీ బ ్ త్స ం తో నష్టపోయిన రైతుల పంటలకు పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించే అవకాశంగాని నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి నష్టపరిహారం ఇప్పించి రైతులను ఆదుకునే ఆలోచన ప్రజా పాలనలో ప్రభుత్వానికి లేదా అని బిజెపి పార్టీ పక్షాన నష్టపోయిన రైతుల పక్షా ఆయన తీవ్రంగా విమర్శించారు. నేటి వరకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించన దాఖలాలు లేకపోవడం సిగ్గుచేటని తెలుపుతూ, భూ భారతి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నష్టపోయిన రైతుల పంటను సర్వే చేయించి పరిహారం అందించే విధంగా చేస్తానని రైతు వేదికలో నష్టపోయిన రైతులకు తెలిపిన ఎమ్మెల్యే నేటి వరకు ఎక్కడగాని సంబంధిత యంత్రాంగం రైతుల పంటల అంచనాలు వేసిన దాఖలు లేవని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ, రైతుల పంటలు హార్వెస్టింగ్ చేసిన తర్వాత అంచనాలు తయారు చేస్తారని చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తారని ఎద్దేవా చేస్తూ ఇదేనా ప్రజా పాలన ప్రభుత్వం అని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ నష్టాన్ని అంచనా వేసి తక్షణం నష్టపరిహాం రైతులకు అందించి ఆదుకోవాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు

# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**–బుగ్గారం మండలం గంగాపూర్ వెలుగొండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు**
**–భూభారతి రెవెన్యూ సదస్సులను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మే 09 (వుదయం ప్రతినిధి) భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు లో పాల్గొని రైతులతో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని రెండు టీములు ఏర్పాటు చేయడమైనది ఒకటి బుగ్గారం మండల తహసిల్దార్ గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు రెండు ధర్మపురి తహసిల్దార్ వెల్గొండ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారన్నారు రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను ఈరోజు కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు ఈ సదస్సులో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ బుగ్గారం తహసిల్దార్ మజీద్ ధర్మపురి తహసిల్దార్ కృష్ణ చైతన్య రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు.

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**–నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు...**
**–కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి...**
**–ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు...**
**–జగిత్యాల రూరల్ మండలంలో పోలాస బాలపెల్లి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మే 09 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు శుక్రవారం జగిత్యాల్ రూరల్ మండలంలోని పొలాస బాల పెల్లి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు అందుబాటులో ఉన్న తార్పలిన్ కవర్లు గన్ని బ్యాగులు కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల రూరల్ మండలంలో బాల పల్లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని ప్రతిరోజు మిల్లులకు పంపుతున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మున్నూరు కాపు సంఘానికి 50 లక్షల కై కలెక్టర్కు సిఫార్సు...

**–ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రుణపడి ఉంటాం...**
**–జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ**



కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘానికి 50 లక్షల రూపాయల నిధుల మంజూరుకై కలెక్టర్కు సిఫార్సు చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ తెలిపారు అందుకు సంబంధించిన లేఖను శుక్రవారం కలెక్టర్కు అందించారు ఎన్నో సంవత్సరాలుగా కలలు కన్నా మున్నూరు కాపు కళ్యాణ భవనం సహకారం చేస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి మల్లారెడ్డి ఉపాధ్యక్షులు పుప్పాల రాజేష్ చిన్నం తిరుపతి సంయుక్త కార్యదర్శి దొనకంటి గంగాధర్ రైతు అధ్యక్షులు ఎలిసెట్టి గంగారెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త కోలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూరిలో ధైర్యంగా పోరాడుతున్న భారత సైనికులు...

**–ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు...**



కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆపరేషన్ సింధూర్లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ఈవో ఎం విక్రమ్ ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహా చారి శ్రీనివాసచారి ధర్మకర్తలు కట్కం దివాకర్ చిలువేరు విజయ్ కుమార్ గోడికే రాములు చిట్యాల పద్మ నేతి శ్రీనివాస్ కోట గంగాధర్ ఆలయ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

జగిత్యాల జిల్లా కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీవేంకటేశ్వర స్వామిని శుక్రవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించేందుకు విచ్చేయగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి ప్రత్యేక పూజలు నిర్వహించిన తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం అయినటువంటి ఆ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండే ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు

# నూతన వస్త్రాలంకరణ (పుట్టుపంచెలు) కార్యక్రమంలో కల్వకుంట్ల సుజిత్ రావు



మేట్ పల్లి మే 09 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ కూతురు కొడుకు ల నూతన వస్త్రాలంకరణ (పుట్టు పంచేలు) కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈకార్యక్రమంలో కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ వెంకటగిరి బైండ్ల శ్రీకాంత్ కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ మొగిలి రాజేందర్ ఎండి సల్మాన్ ముద్దం ప్రశాంత్ మజ్జు కోరే రాజు సమీర్ సర్కార్ నల్ల పోతురాజు శ్రీకాంత్ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం...

**–కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మేట్ పల్లి మే 09 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైనటువంటి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్ కె మక్సుద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్ జాయింట్ సెక్రెటరీ పింజరి శివ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్ పోనుగాని మహేందర్ ఆదిల్ పాషా భాశెట్టి హరీష్ ఎండి సోహెల్ ఎండి హైమద్ ముత్యాల రమేష్ రఫీ ఉల్లా సిరికొండ విజయసాగర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ లను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శాలువాలతో సన్మానించారు

# సైన్యానికి సంఘీభావం...

**–తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల మే 09 (వుదయం ప్రతినిధి) పహల్గాం దురాగతానికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సంఘీభావం వ్యక్తం చేసింది శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో భారత సైన్యానికి సంఘీభావంగా సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరిపారు అనంతరం సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారత దేశానికి భారత సైన్యానికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు భారతదేశ ఆడ బిడ్డల నుదిటి సింధూరం ను తుడిచి వేయాలనుకునే ఉగ్రమూకలకు ఆపరేషన్ సిందూరే సమాధానమన్నారు ఈ ఆపరేషన్ సిందూర్ విజయవంతం సంబరాల కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పిసి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పి ఆశోక్ రావు సత్యనారాయణ దిండిగాల విఠల్ దేవేందర్ రావు నారాయణ ఇంద్రయ్య సయ్యద్ యూసుఫ్ ఎండి ఇక్బాల్ యాకూబ్ హుస్సేన్ జాన్సన్ కరుణ విజయలక్ష్మి రాధ జిల్లా డివిజన్ మండల గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

సంఘీభావం ప్రకటిస్తున్న హరి ఆశోక్ కుమార్

# ప్రైవేట్ వాహనాలు వద్దు ఆర్టీసీ ముద్దు...

**–ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం – సుఖవంత**



కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలను ఉద్దేశించి కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి రెండు రాజధాని ఏసీ బస్సులు ఉండేవి ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణతో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి ప్రతిరోజు 4 బస్సులు (2 ఏసీ 2 నాన్ ఏసీ) నడుస్తున్నాయి అలాగే కోరుట్ల నుండి కనిగిరి పామూరు కనిగిరి వింజమూర్ కి కూడా రెండు బస్సులతో మొదలయి ప్రయాణికుల మంచి ఆదరణతో 4 (నాన్ ఏసీ) బస్సులు నడుస్తున్నాయి కానీ ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో ఈ రోజు లేదా రేపు కోరుట్ల నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్ల కి ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుంది వెళ్లేవారు ఉంటే కాల్ చేయండి అని మెసేజ్ లు వస్తున్నాయి అలాగే కనిగిరి పామూరు ఆంధ్ర సర్వీసులకు కూడా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నవి కావున మెసేజ్ లను చూసి కాల్ చేసి ఆ వెహికల్ లో వెళ్ళిపోతున్నారు అలాగే ట్రావెల్స్ లను బుకింగ్ చేసుకుని వెళ్ళిపోతున్నారు దీనివలన కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్ కి వెళ్లే వారి సంఖ్య అలాగే కనిగిరి పామూరు వింజమూరు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయి బస్సులు తగ్గిపోయే అవకాశం ఉంది కావున ప్రజలందరూ కూడా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేసి సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని పొంది ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులు పెరిగే అవకాశం కలదు కావున ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యాయతతో ప్రేమతో ఆదరించగలరని కోరుతూ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు

# రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు... జరిమానాలు...

**–ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...**




కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రేస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లు లలో నిల్వ ఉంచిన పదార్థాలు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు శుక్రవారం తనిఖీ చేపట్టారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లు లలో అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీనం పరుచుకొని సుమారుగా 18 వేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు ఈకార్యక్రమాన్ని ఉ దేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని తెలిపారు వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యు ఎం–2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ బాలే అశోక్ లు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి మహేష్ మున్సిపల్ సిబ్బంది హేమంత్ రాజు జవాన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే...

**–కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి**



కోరుట్ల మే 09 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల డివిజన్ అధికారి ఆర్డీవో వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ జీవాకర్ రెడ్డి హెచ్చరించారు శుక్రవారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను కరపత్రాలను స్టిక్కర్లను ఆర్డీవో ఆవిష్కరించారు అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమాన విధించే వీలుందనన్నారు చట్టంలోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న సీనియర్ సిటీజన్స్ జిల్లా కమిటీ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ను కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యవర్గాలను ఆర్డీవో అభినందించారు ఈకార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏఓ రాజమణి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ కోశాధికారి ఎన్ లక్ష్మీనారాయణ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్



## పెట్రోల్, డీజిల్ సరఫరాపై

### క్లారిటీ ఇచ్చిన ఇండియన్ ఆయిల్!





ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా ఇంధనం, ఎల్‌పీజీ సరఫరాలు స్థిరంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రజలకు తెలిపింది. ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉందని, మా సరఫరా లైన్లు సజావుగా పనిచేస్తున్నాయని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇంధనం, ఎల్‌పీజీ తమ అన్ని అవుట్‌లెట్లలో తక్షణమే అందుబాటులో ఉన్నాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించడం ద్వారా మీకు మెరుగ్గా సేవ చేయడంలో మాకు సహాయపడండని తెలిపింది. ఇది మా సరఫరా లైన్లను సజావుగా నడుపుతూనే ఉంటుంది. అందరికీ అంతరాయం లేకుండా ఇంధన ప్రాప్యతను నిర్ధారిస్తుందని తెలిపింది. ఈ మేరకు తన X ఖాతాలో ఒక పోస్ట్‌లో పేర్కొంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు ఇంధనం నిల్వ చేసుకోవడానికి పరుగెత్తడంతో పెట్రోల్ బంకుల వద్ద పొడవైన క్యూలు ఉన్నట్లు సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేశారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా తొమ్మిది ప్రదేశాలలో ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని సమన్వయంతో క్షిపణి దాడి చేసిన ' ఆపరేషన్ సిందూర్ ' ద్వారా ఈ భయాందోళనలు చెలరేగాయి. పానిక్ బైయింగ్: బుధవారం పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో విస్తృతంగా భయాందోళనలు నెలకొన్నట్లు నివేదించింది. ఇక్కడ నివాసితులు ఇంధనం, అవసరమైన సామాగ్రిని నిల్వ చేసుకోవడానికి పరుగెత్తారు. స్థానిక పెట్రోల్ పంప్ యజమానిని ఉటంకిస్తూ హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, పెరుగుతున్న ప్రజల ఆందోళన మధ్య ఇంధన అమ్మకాలు మూడు రెట్లు పెరిగాయి.

## మళ్లీ షాకిచ్చిన బంగారం..



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

## మార్కెట్లలో ఉద్రిక్తతల భయాలు



భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లలో ఆందోళన ను రేకెత్తించాయి. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు బదులుగా పాక్ భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు పాల్పడు తోందనే రిపోర్టులు మార్కెట్లలో ప్రతికూలతను పెంచాయి. మరోవైపు భారత సైన్యం దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమై నట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాలు దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడిని పెంచాయి. ముఖ్యంగా చివరి గంటలో అమ్మకాల వెల్లువ చోటు చేసుకోవడంతో గురువారం బిఎస్ ఇ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం పతనమై 80,334.81కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం నష్టంతో 24,273.80 వద్ద ముగిసింది. నిఫ్టీలో మిడ్‌క్యాప్ 100 సూచీ 1.95 శాతం, స్మాల్‌క్యాప్ 1.43 శాతం చొప్పున పతనమయ్యాయి. నిఫ్టీలో ఐటి, మీడియా రంగాలు మిగితా అన్నీ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, ఎనర్జీ, ఎఫ్ఎంసిజి, రియాల్టీ, లోహ, ఫార్మా, ఆయిల్ అండ్‌గ్యాస్ తదితర రంగాలు 1 శాతం పైగా నష్టపోయాయి. సెన్సెక్స్30లో 26 సూచీలు నేల చూపులు చూశాయి. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, టైటన్ షేర్లు స్వల్పంగా పెరిగాయి. ఎటర్నల్ (జొమాటో) 3.97 శాతం, ఎంఅండ్ఎం 3.36 శాతం, బజాజ్ ఫిన్ 2.19 శాతం, మారుతి సుజుకి 2.04 శాతం, టాటా స్టీల్ 2.19 శాతం చొప్పున అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. భారత వైమానిక దాడుల దెబ్బకు పాకిస్థాన్ మార్కెట్లు కుప్పకూలాయి. బుధవారం సెషన్‌లో నూ భారీ నష్టాలు చవి చూసిన కెఎస్ఇ-30 సూచీ గురువారం మరో 7.2 శాతం పతనమయ్యింది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగాలు విరుచుకుపడ్డాయన్న సమాచారం వ్యాపించడం తో అరగంట పాటు ట్రేడింగ్‌ను నిలిపివేశారు.

## జపాన్‌ను అధిగమించిన భారత్..



### ప్రపంచంలోనే నాలుగో స్థానం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు GDP $4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి $4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ GDP 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ GDP 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది.

## యా నుంచి కారెన్స్ క్లావిస్




దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం కియా.. తన పాపులర్ కారు కారెన్స్‌లో ప్రీమియం వెర్షన్ 'కారెన్స్ క్లావిస్'ను గురువారం ఆవిష్కరించింది. భారత్ నుంచే అంతర్జాతీయ మార్కెట్లోకి ఈ కారును విడుదల చేసినట్లు కియా ఇండియా హెడ్ హర్దీప్ సింగ్ బ్రార్ వెల్లడించారు. దేశీయ మార్కెట్లో ఎంపీవీ, ఎస్‌యూవీ 7 సీట్ల విభాగాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త మోడల్‌ను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రీమియం ఫీచర్లు, మూడు వరుసల్లో సీటింగ్ సహా మరికొన్ని ప్రత్యేకమైన ఫీచర్లతో కారెన్స్ క్లావిసను రూపొందించినట్లు ఆయన తెలిపారు. మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్స్‌తో పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో ఈ కారు అందుబాటులో ఉండనుంది. ఈ కారు బుకింగ్స్‌ను కియా ఇప్పటికే ప్రారంభించగా ధరను మాత్రం నెలాఖరులో ప్రకటించనుంది. కారెన్స్ విడుదల చేసిన మూడేళ్లలోనే 2 లక్షల యూనిట్లను విక్రయించినట్లు కియా ఇండియా ఎండీ, సీఈఓ గ్వాంగు లీ తెలిపారు.

## ఐపిఎల్‌ను నిరవధిక వాయిదా: బిసిసిఐ



భారత్-పాక్ యుద్ధ ఉద్రిక్తతల వేళ... ఐపిఎల్‌ను బిసిసిఐ నిరవధిక వాయిదా వేసింది. భద్రతా కారణాల దృష్ట్యా గురువారం ధర్మశాలలో జరిగిన పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను మధ్యలోనే నిలిపివేసిన సంగతి తెలిసిందే. పొరపాటున ఏ మిసైల్ లేదా డ్రోన్ దాడి స్టేడియంలో పడితే.. వేలల్లో ప్రేక్షకులు, పదుల సంఖ్యలోని విదేశీ, భారత క్రికెటర్లకు జరిగే ప్రాణనష్టం ఊహకందదంటూ.. నెటిజన్లు సోషల్ ప్లాట్ ఫాంపై అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపిఎల్‌ను రద్దు చేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ఉన్నతాధికారులు భావించారు. వినోదం కంటే కూడా దేశ రక్షణ, ఆటగాళ్ల భద్రతే తమకు ప్రధానమని బోర్డు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అందుబాటులో ఉన్న బిసిసిఐ ఉన్నతాధికారులతో నేడు సమావేశమై ఐపిఎల్ పై తుది నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఐపిఎల్ రద్దు లేదంటే వాయిదా ప్రకటన వెలువడుతుందని బిసిసిఐ వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో.. ఐపిఎల్‌ను నిరవధిక వాయిదా వేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులపై సమీక్షిస్తున్నామన్నారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత ఇంకా కొనసాగుతూనే ఉందని చెప్పారు. ఐపిఎల్ మ్యాచ్‌ల విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాల్ని పాటిస్తామన్నారు. ఇప్పటివరకైతే కేంద్రం నుంచి తమకెలాంటి సూచనలు రాలేదని తెలిపారు. ఆటగాళ్ల భద్రత, రవాణా తదితర పరిస్థితుల్ని సమీక్షించాకే తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. లక్నోలో శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగాల్సిన మ్యాచ్‌కు ఏ ఇబ్బందులు లేవు కాబట్టి మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం జరిగే అవకాశాలే ఉన్నాయని తెలిపారు. ఐపిఎల్ లో నేడు లక్నో వేదికగా ఈరోజు రాత్రి 7 గంటల 30 నిముషాలకు లక్నో వర్సెస్ బెంగళూరు మ్యాచ్ జరగాల్సి ఉంది.

## పాకిస్తాన్ సూపర్ లీగ్‌పై నీలి నీడలు

పాకిస్తాన్ సూపర్ లీగ్(పిఎస్ఎల్)పై నీలినీడలు కమ్ముకున్నాయి. బుధవారం అర్ధరాత్రి రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో డ్రోన్ అటాక్ జరిగినట్లు సమాచారం. ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ- డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు సమాచారం. అలాగే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ఈ లీగ్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు.. భారత్-పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలాంటి సమయంలో పాకిస్తాన్ ప్రిమియర్ లీగ్ షెడ్యూల్ ప్రకారం సాగుతుందా? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.




## ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయకండి..!

భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ వీడియోలపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆందోళన వ్యక్తం చేశాడు. భారత సైన్యం ధైర్యాన్ని ప్రశంసిస్తూ, నకిలీ వార్తలను నమ్మకూడదని, బాధ్యతాయుతంగా ఉండాలని కోరాడు. దేశ రక్షణలో సైన్యం పాత్రను కొనియాడారు. భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్ని విషయం తెలిసిందే. ఒక రకంగా రెండు దేశాల మధ్య అనధికారిక యుద్ధం మొదలైందని నిపుణులు అంటున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడికి యత్నించింది. కానీ, వాటిని భారత్ తిప్పికొట్టింది. ఆ తర్వాత భారత్ పాక్‌పై దాడి చేసినట్లు ఇప్పటి వరకు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. వాటిలో 90 శాతం ఫేక్ వీడియోలు, ఏఐ జనరేటెడ్ వీడియోలు అంటూ కొంతమంది ఫ్యాక్ట్ చేసి నిరూపిస్తున్నారు.



ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఫేక్ వీడియోలతో పాటు, పాకిస్థాన్ దాడులను తిప్పికొడుతూ, పాక్‌పై దాడి చేస్తున్న సాయుధ దళాల గురించి కూడా రోహిత్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గడిచే ప్రతి క్షణం, తీసుకునే ప్రతి నిర్ణయంతో నేను మన భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నావికాదళం పట్ల చాలా గర్వంగా ఉన్నాను. మన యోధులు మన దేశ గౌరవానికి అండగా నిలుస్తున్నారు. ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండటం, నకిలీ వార్తలను వ్యాప్తి చేయకుండా లేదా నమ్మకుండా ఉండటం ముఖ్యం. అందరూ సురక్షితంగా ఉండండి!" అంటూ ట్వీట్ చేశాడు.


# జాతీయం – అంతర్జాతీయం

## గాజాలో 16 మంది పాలస్తీనియన్లు మృతి




గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. గురువారం జరిపిన దాడుల్లో సుమారు 16 మంది పాలస్తీనియన్లు మరణించారని, 24 గంటల్లో 100మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని వైద్య అధికారులు తెలిపారు. డీర్ ఎల్-బాలా, సెంట్రల్ గాజాలోని నుసీరాత్ శరణార్థి శిబిరాలపై గురువారం జరిపిన వేర్వేరు దాడుల్లో సుమారు ముగ్గురు మరణించారని మీడియా పేర్కొంది. గాజాకి తూర్పున ఉన్న షుజాయేలో కాల్పుల్లో మరో వ్యక్తి మరణించచగా, పలువురు గాయపడ్డారని తెలిపింది. గాజాకు ఉత్తరాన బీట్ లాహియాలోని ఒక నివాసంపై ఇజ్రాయిల్ యుద్ధవిమానాలు జరిపిన దాడిలో ఒకే కుటుంబానికి చెందిన మహిళలు, పిల్లలు సహా తొమ్మిది మంది మరణించారు. శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇంటి యజమానితో పాటు ఆతిథ్యం ఇచ్చిన వారు కూడా మరణించినట్లు పేర్కొంది. గాయపడిన వారిని ఇండోనేషియా ఆస్పత్రికి తరలించినట్లు నివేదించింది. బీట్‌లాహియాలో పలువురు నిరాశ్రయులులు ఆశ్రయం పొందుతున్నట్లు మీడియా ముందుగానే ప్రకటించింది. ఖాన్‌యూనిస్ నగరానికి పశ్చిమంలోని నిరాశ్రయుల గుడారాలపై ఇజ్రాయిల్ ఫిరంగులతో విరుచుకుపడింది. ఈ దాడిలో ఒక బాలిక మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు.

## ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తాం



ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తాం అని చైనా స్పష్టం చేసింది. భారత్ -పాక్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో %ూ% చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ... భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కానీ చైనా వ్యతిరేకిస్తుందంటూ ఆయన స్పష్టం చేశారు. సరిహద్దు దేశాలలో శాంతి నెలకొనాలని ఆకాక్షించారు. పొరుగు దేశాలైన భారత్-పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని కోరారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి.. అంతర్జాతీయ సమాజంతో కలిసి.. నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు

## నూతన పోప్‌గా రాబర్ట్ ప్రెవోస్ట్



రోమన్ కాథలిక్ చర్చి నూతన పోప్, నాయకుడిగా అమెరికన్ కార్డినల్ రాబర్ట్ ప్రెవోస్ట్ గురువారం ఎన్నికయ్యారు. పోప్‌గా ఎన్నికగానే పోల్ లియోగా తన పేరును మార్చుకున్నారు. పోప్ ఎన్నిక కోసం వాటికన్ సిటీలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 133 మంది కార్డినల్స్ రెండు రోజుల పాటు సమావేశ మయ్యారు. వీరిలో కనీసం 89 మంది ఓట్లతో కొత్త పోప్‌ను ఎన్నుకున్నారు. పోప్‌గా ఓ అమెరికన్ ఎన్నికవడం చరిత్రలో ఇదే తొలిసారి. సమావేశం రెండోరోజు పోప్ ఎన్నిక పూర్తికాగానే సంప్రదా యబద్ధంగా సిస్టీన్ చాపెల్ చిమ్నీ నుంచి తెల్లటి పొగ వెలువడింది. సెయింట్ పీటర్స్ బసిలికా గంటలు మోగాయి. దీంతో సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లోని జనసమూహం హర్షద్వానాలతో హోరెత్తింది.

కొత్త పోప్ ఎవరో తెలుసుకోవడానికి ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన దాదాపు పదివేల మంది సెయింట్ పీటర్స్ వద్ద రోజులతరబడి వేచి ఉన్నారు.

## హైకోర్టు జడ్జీల ఖాళీలను త్వరగా భర్తీ చేయండి



న్యూఢిల్లీ : హైకోర్టు జడ్జీల నియామకాలను వెంటనే భర్తీ చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఖాళీలు దేశవ్యాప్తంగా న్యాయపరిపాలనపై ప్రభావం చూపుతున్నాయని వ్యాఖ్యానించింది. హైకోర్టు జడ్జీల నియామకాలకు సంబంధించి కొలీజియం సిఫారసులను వెంటనే క్లియర్ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఖైదీల బెయిల్ ప్రక్రియలో జాప్యాన్ని ఎత్తిచూపుతూ సుమోటోగా దాఖలైన కేసును జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. జడ్జీల నియామకాల కోసం సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులను త్వరగా ఆమోదించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కొలీజియం సభ్యులు, జస్టిస్ ఎ.ఎస్.ఓకా పేర్కొన్నారు. హైకోర్టులలో ఏడులక్షలకు పైగా క్రిమినల్ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. 2022, నవంబర్ 9 నుండి రాష్ట్ర హైకోర్టులకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన 29 సిఫారసులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీంకోర్టు ఇటీవల ప్రచురించిన డేటాలో వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు కేసుపై కూడా ధర్మాసనం విచారణ చేపట్టింది. అలహాబాద్ హైకోర్టులో 160 మంది జడ్జీలు ఉండగా, కేవలం 79 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. హైకోర్టులో రెండులక్షలకు పైగా క్రిమినల్ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. బాంబే హైకోర్టులో మొత్తం 94మంది జడ్జీల్లో 66మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఢిల్లీలో 60 మందికి 41మంది మాత్రమే ఉండగా, కోల్‌కతా హైకోర్టులో 72మందికి కేవలం 44మంది ఉన్నారు

## ఛండీగడ్‌లో మళ్లీ ఆర్మీ సైరన్..!

ఛండీగడ్ : భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమవుతున్న వేళ.. ఛండీగడ్‌లో మళ్లీ ఆర్మీ సైరన్ మోగింది. స్థానిక వైమానిక కేంద్రం నుంచి హెచ్చరికలు వచ్చినట్లు తెలుస్తోంది. ఛండీగడ్ ప్రాంతంలో దాడులు జరిగే అవకాశం ఉందన్న ఉద్దేశంతో అధికారులు సైరన్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజలంతా ఇండ్ల లోపలే ఉండాలని, బాల్కనీలకు కూడా దూరంగా ఉండాలని ఛండీగడ్ ప్రభుత్వ యంత్రాంగం ప్రకటన చేసింది. శుక్రవారం ఉదయం జమ్మూలోనూ సైరన్లు మోగాయి. నిఘా వర్గాల సమాచారం మేరకు పాక్ దాడులు జరిపే అవకాశముందని భావించి ఆర్మీ ప్రజలకు ఈ రకమైన ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. మరొకవైపు ఢిల్లీలోనూ హై అలెర్ట్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులను రద్దు చేశారు. ఇండియా గేట్ సమీపంలో సందర్శకులను, స్థానికులు రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## విప్లవ వీరుల త్యాగాలను మరవలేం



నయా నాజీవాదం, సైనికవాదానికి వ్యతిరేకంగా రష్యా, చైనాలు నిలిచాయని, రెండో ప్రపంచ యుద్ధంలో అశువులు బాసిన అనేకమంది విప్లవ వీరుల త్యాగాలను ఎన్నటికీ మర్చిపోలేమని రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. విక్టరీ డే పరేడ్ కోసం మాస్కో విచ్చేసిన చైనా అధ్యక్షులు జీ జిన్‌పింగ్‌తో గురువారం పుతిన్ చర్చలు జరిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం జరిగిన ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ 2.7 కోట్ల మందిని పోగొట్టుకుందని, చైనా 3.7 కోట్ల మందిని కోల్పోయిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ఈ విజయం సాధించామని చెప్పారు. ఫాసిజంపై సాధించిన విజయం ప్రాధాన్యతను ఈ సందర్భంగా పుతిన్ నొక్కి చెప్పారు. చారిత్రక వాస్తవాలను రష్యా, చైనాలు సమర్థిస్తాయని, నయా నాజీవాదానికి, సైనికీకరణ యొక్క ప్రస్తుత వ్యక్తీకరణలకు వ్యతిరేకంగా పోరాడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న చారిత్రక జ్ఞాపకాలను జిన్‌పింగ్ పంచుకున్నారు. వ్యూహాత్మక పొత్తు గురించి నొక్కి చెప్పారు. భారీ మూల్యాలు చెల్లించి, చైనా, రష్యా ప్రజలు ఈ మహత్తరమైన విజయాన్ని సాధించారని వ్యాఖ్యానించారు. తద్వారా ప్రపంచ శాంతికి, మానవాళి ప్రగతికి చారిత్రక సేవలందించారని కొనియాడారు.

## ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంపై నిరసనల వెల్లువ

గాజాపై అమాయకులపై అమానవీయ దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ, దానికి అన్ని రకాల అండదండలను అందిస్తున్న అమెరికా దుర్మార్గాన్ని తప్పుబడుతూ అమెరికాలో వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తమవుతూనేవున్నాయి. కొలంబియా యూనివర్శిటీ కేంపస్‌లో బుధవారం మధ్యాహ్నం పాలస్తీనాకు సంఘీభావం తెలియజేస్తూ వర్శిటీలోని గ్రంథాలయాన్ని ముట్టడించారు. వంద మంది పైగా ఆందోళనకారులు గ్రంథాలయంలోకి లోపలికి వెళ్లి ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిరసించారు. ఇజ్రాయిల్‌కు, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో నిరసనకారులకు, యూనివర్శిటీ భద్రతా అధికారులకు ఘర్షణ చోటు చేసుకోవడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. లైబ్రరీ ప్రవేశ ద్వారం వైపునకు ఆందోళనకారులను నెట్టేస్తుండగా, జరిగిన ఘర్షణల్లో ఇద్దరు అధికారులు గాయపడ్డారు. 'పాలస్తీనాకు స్వేచ్ఛ కావాలి, నో కాప్స్, నో ఫాసిస్ట్ అమెరికా' అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ దశలో స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు న్యూయార్క్ పోలీసులు కొలంబియా యూనివర్శిటీ ప్రధాన కేంపస్‌లోకి ప్రవేశించారు. దాదాపు 75మందిని అరెస్టు చేశారు. పాలస్తీనా అనుకూల నిరసనలకు కొలంబియా యూనివర్శిటీ కేంద్రంగా వుంది. గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగి, పెద్ద సంఖ్యలో అరెస్టులు చోటు చేసుకున్న తర్వాత మళ్ళీ ఇంత భారీ స్థాయిలో కొలంబియా వర్శిటీలో నిరసనలు జరగడం ఇదే. ముగ్గురు అంతర్జాతీయ విద్యార్థులను అమెరికా హోం శాఖ నిర్బంధించడంపై ఈ వారం ప్రారంభంలో కొలంబియా యూనివర్శిటీ ఫ్యాకల్టీ, సిబ్బంది నిరసనలు తెలియచేశారు. నిర్బంధించిన వారందరినీ విడుదల చేసేంతవరకు ఈ నిరసనలు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. తమ విద్యా కార్యకలాపాలకు ఆటంకాలు కలిగితే సహించేది లేదని యూనివర్శిటీ తాత్కాలిక అధ్యక్షులు క్లారే షిప్‌మన్ స్పష్టం చేశారు.

## జనావాసాలపై పాక్ దాడులు.

### పాక్ ఫైటర్ జెట్ల కూల్చివేత

న్యూఢిల్లీ : ఉరి సెక్టార్‌లో జనావాసాలపై దాడులకు పాకిస్తాన్ ప్రయత్నించింది. రాత్రి 12 గంటల ప్రాంతంలో షెల్లింగ్‌లతో చేసిన ఈ దాడిని సైన్యం తిప్పికొట్టింది. అంతకుముందు జమ్మూ, పఠాన్‌కట్, ఉధమ్‌పూర్, పోఖ్రాన్ సైనిక్ స్థావరాలు లక్ష్యంగా పాకిస్తాన్ దాడులకు దిగింది. ఈ అన్ని ప్రయత్నాలను తిప్పి కొట్టామని, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని భారత సైన్యం ప్రకటించింది. మరోవైపు ఈ దాడులకు ప్రతిగా కరాచి పోర్టుతో పాటు, పాకిస్తాన్‌లోని పలు నగరాలపై భారత్ దాడులు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.



ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి డ్రోన్లు, క్షిపణులతో చేసిన దాడిలో కరాచి పోర్టులో 10 కార్గో నౌకలు దెబ్బతిన్నట్లు కొన్ని వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే, రాత్రి 1.30 గంటల వరకు సైన్యం ఈ వార్తలను ధృవీకరించలేదు జమ్మూ కాశ్మీర్‌తో పాటు, రాజస్థాన్, పంజాబ్‌లలో పూర్తిస్థాయి బ్లాక్‌అవుట్‌ను అమలు చేస్తున్నారు. పాకిస్తాన్‌కు చెందిన ఎఫ్16, యుద్ద విమానంతో పాటు, మరో ఫైటర్‌జెట్‌ను సైన్యం కూల్చివేసినట్లు వార్తలు వస్తున్నాయి. 10 పాకిస్తాన్ క్షిపణులను కూడా భారత్ నేలకూల్చింది. దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో జనసంచారాన్ని ప్రభుత్వం నిషేధించింది.

## జమ్మూలో ఒమర్ అబ్దుల్లా ఆకస్మిక పర్యటన



జమ్ముకశ్మీర్‌లో సరిహద్దు వెంబడి ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. జమ్ము నగరం, జమ్ము డివిజన్‌లోని ఇతర ప్రాంతాలపై పాకిస్థాన్ గురువారం రాత్రి జరిపిన డ్రోన్ దాడి విఫలమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పరిస్థితిని సమీక్షించేందుకు శుక్రవారం జమ్ముకు బయలుదేరారు. "గత రాత్రి జమ్ము నగరం, డివిజన్‌లోని ఇతర ప్రాంతాలపై జరిగిన విఫలమైన పాకిస్థానీ డ్రోన్ దాడి అనంతరం పరిస్థితిని సమీక్షించేందుకు ఇప్పుడు జమ్మూకు వాహనంలో వెళ్తున్నాను" అని సీఎం తన ఎక్స్ ఖాతాలో తెలిపారు. జమ్ము, సాంబా, ఆర్.ఎస్. పురా, ఇతర ప్రాంతాలలో పాకిస్థానీ డ్రోన్లు, తక్కువ శ్రేణి క్షిపణులను భారత బలగాలు అప్రమత్తంగా వ్యవహరించి నిర్వీర్యం చేశాయి. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సాంబా జిల్లాలో పాకిస్థాన్ సైనికుల సహకారంతో ఉగ్రవాదులు చేసిన చొరబాటు యత్నాన్ని కూడా భారత దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. "నిన్న రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దు మీదుగా భారీ చొరబాటు యత్నాన్ని భగ్నం చేశాం. చొరబాటుకు యత్నించిన ఉగ్రవాదులను పాకిస్థాన్ వైపునకు తిరిగి వెళ్లేలా చేశాం" అని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ప్రతినిధి ఒకరు వెల్లడించారు. మరోవైపు, బారాముల్లా జిల్లాలోని ఉరీ సెక్టార్‌లో పౌర నివాస ప్రాంతాలపై పాకిస్థాన్ దళాలు జరిపిన భారీ మోర్టార్ కాల్పుల్లో ఒక మహిళ మరణించగా, మరో మహిళ గాయపడ్డారు. రాజేర్‌వాణి నుంచి బారాముల్లా వెళ్తున్న వాహనంపై మొహురా సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) మీదుగా పాక్ దళాలు ప్రయోగించిన షెల్ తగలడంతో ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో నర్గీస్ బేగం అనే మహిళ మృతి చెందగా, హఫీజా బేగం అనే మరో మహిళ గాయపడ్డారు.


## గుజరాత్ తీరంలో భారీగా ఆర్మీ షిపుల మోహరింపు

పాకిస్తాన్ డ్రోన్స్, మిస్సైల్స్ తో దాడులు చేస్తుండటంతో అప్రమత్తమైన భారత ఆర్మీ ఎప్పటికప్పుడు వాటిని తిప్పికొడుతోంది. జమ్ము, అమృత్ సర్ వంటి సున్నితమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతోంది పాక్. దీంతో భారత ఆర్మీ ఎదురుదాడికి దిగింది. లాహోర్, కరాచీలో బాంబులతో విరుచుకుపడింది. గుజరాత్ సముద్రతీరం వెంబడి భద్రత కట్టుదిట్టం చేశారు. సముద్రంలో భారీగా ఆర్మీ షిప్‌లు మోహరించారు.



ఇక, పోలీసులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులను హర్యానా ప్రభుత్వం రద్దు చేసింది. మరోవైపు, దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విమానాశ్రయాల్లోని సెకండరీ లాడర్ పాయింట్‌లో ప్రయాణికుల తనిఖీలు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎయిర్‌పోర్ట్ టెర్మినల్లలో సందర్శకుల అనుమతిపై నిషేధం విధించారు. విమానాశ్రయాలకు ప్రయాణికులు 3 గంటల ముందే రావాలని తెలిపారు. అలాగే, దేశంలోని ప్రముఖ దేవాలయాలు వద్ద భద్రతా తనిఖీలు ముమ్మరం చేశారు. సరిహద్దు రాష్ట్రాల్లో అధికారులు ఎవరూ జిల్లా దాటి వెళ్లవద్దని ఆదేశించారు. ప్రజలందరూ ఇళ్లలోనే ఉండాలని తెలిపారు.

## మా సహనాన్ని అలుసుగా తీసుకోవద్దు



న్యూఢిల్లీ : భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక సందేశం పంపారు. భారత్ పై పార్ క్షిపణి, డ్రోన్ దాడులకు యత్నించడం, వా టిని సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిన తరుణంలో గురువారంనాడు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని పరీక్షించొద్దని, అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సన్నద్ధం కావాలని హితవుపలికారు. నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ భారత్ ఎప్పుడూ సంయమనంతోనే వ్యవహరిస్తోందని, చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం వెతకడాన్ని విశ్వసిస్తామన్నారు. అలాగని మా ఓపికను నశింపజేయాలనుకుంటే శత్రువు పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. దేశ సాయుధ బలగాలు అత్యంత నిర్థిష్ట , ఖచ్చితమైన రీతిలో టార్గెట్‌ను అనూహ్య రీతిలో ఛేదించాని ప్రశంసించారు. ' మనం గురి చూసి ఎంచుకున్న లక్షాన్ని దెబ్బతీశాం. క్రమంలో మన సేనల శక్తియుక్తులు శత్రువు అంచనాలకు అందని రీతిలో ఉన్నాయి. దెబ్బకు దెబ్బతీసి మనం మన సత్తా చాటుకున్నాం' ఆయన వ్యాఖ్యానించారు. పలు ఉగ్రవాద స్థావరాల ధ్వంసం, వంద మంది వరకూ టెర్రరిస్టుల హతం , కీలక ఆయుధ వ్యవస్థలు తుత్తునియలు ఇవన్నీ క్షణాల వ్యవధిలో చేసి , భారతీయ సైన్యం శక్తిని పొరుగుదేశానికి చవిచూపారని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలకు పలు విధాలుగా ఊతం ఇస్తూ , విషసర్పాలకు తమ భూభాగంలో ఆశ్రయం కల్పించిన పాక్‌కు పహల్గాం దాడి తరువాత సైన్యం అత్యంత ఘాటైన రీతిలో సమాధానం ఇచ్చిందని రాజ్‌నాథ్ తెలిపారు.

## వాట్సప్‌కు నష్టపరిహారం చెల్లించండి




న్యూఢిల్లీ : ఇజ్రాయిల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూపునకు అమెరికా న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ఈ గ్రూపుపై నమోదైన సైబర్ గూఢచర్యం కేసులో మెటా యాజమాన్యంలోని వాట్సప్‌కు సుమారు 168 మిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పింది. ఎన్ఎస్ఓ గ్రూపు పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగించి మెసేజింగ్ వేదికలోని వినియోగదారుల స్మార్ట్‌ఫోన్లను హ్యాక్ చేసిందంటూ 2019లో ఉత్తర కాలిఫోర్నియాలోని ఫెడరల్ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. యాప్ ద్వారా పాత్రికేయులు, న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు, ఇతరులను ఎన్ఎస్ఓ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపిస్తూ వాట్సప్ ఆ కేసు పెట్టింది. ఎన్ఎస్ఓకు చెందిన నిఘా వ్యవస్థ ఎలా పనిచేస్తోందో విచారణలో బహిర్గతమైందని మెటా ఓ బ్లాగులో వ్యాఖ్యానించింది. పెగాసస్ స్పైవేర్ ఓ పరికరంలోని యాప్ నుండి రహస్యంగా డేటాను సేకరించి వినియోగదారులకు తెలియకుండానే ఫోన్ కెమేరా లేదా మైక్రోఫోన్‌ను రిమోట్‌గా యాక్టివేట్ చేయగలదని మెటా తెలిపింది. కేసును విచారించిన అమెరికా న్యాయస్థానం నష్టపరిహారంగా 444,719 డాలర్లు, శిక్షార్హమైన నష్టం కింద మరో 162,254,000 డాలర్లు వాట్సప్‌కు చెల్లించాలని తీర్పు చెప్పింది.


# చక్కని ఆరోగ్యం

## దీంతో ఎంత పెద్ద రోగమైనా పారిపోవాల్సిందే



రామ ఫలం, సీత ఫలం (కస్టర్డ్ యాపిల్)తో సమానమైన లక్షణాలు కలిగి ఉంటుందని చాలామందికి తెలుసు. శీతాకాలం నుంచి వేసవి కాలంలోకి మారే సమయంలో ఈ పండు మార్కెట్లలో సులభంగా దొరుకుతుంది. రుచిలో సీత ఫలంతో పోలిస్తే ఎట్టి తేడా లేకుండా అదే స్వీట్, క్రీమీ అనుభూతిని అందిస్తుంది. సీజనల్‌గా మాత్రమే అందుబాటులో ఉండే ఈ రామ ఫలం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని తెలిస్తే దీనిని ఎవరూ వదులుకోరు. ఈ పండులో విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కాబట్టి, దీనిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి. సహజంగా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఈ పండు అనేక విధాలుగా శరీరానికి ఉపయోగపడుతుంది. కస్టర్డ్ యాపిల్ లేదా రామ్ సీతాఫలం అని పిలిచే ఈ పండు, దక్షిణ అమెరికా, కరీబియన్ ప్రాంతాల్లో పుట్టిన ఉష్ణమండల పండు. భారతదేశంలో అస్సాం, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో ఈ పండు సీజనల్‌గా లభిస్తుంది. ఈ పండు ఆకుపచ్చ, ముళ్లతో కూడిన బయటి తొక్క, తెల్లటి, గుజ్జు కలిగిన గుండు కలిగి ఉంటుంది. రుచిలో తీపి, పులుపు కలగలిపిన ఈ పండు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది. రామ్ సీత ఫలం విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడితే, విటమిన్ ఎ చర్మం, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి. ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది, అజీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. రామ్ సీత ఫలం, ముఖ్యంగా సౌర్‌సాప్ (ముళ్ల సీత ఫలం), క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలను కలిగి ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయని చెబుతారు. ఆశ్చర్యకరంగా ఇందులోని కొన్ని సమ్మేళనాలు కీమోథెరపీ కంటే ఎక్కువ శక్తితో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయని కొన్ని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ పండులోని అధిక విటమిన్ సి స్థాయిలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది సీజనల్ అనారోగ్యాలు, జలుబు, జ్వరం వంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. రామ్ సీత ఫలం యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని హానికర టాక్సిన్స్‌ను తొలగించి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ లక్షణం ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఉపయోగకరం. రామ్ సీత ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ పండు రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా శరీరంలో ఒత్తిడిని తగ్గిస్తుంది, గుండెకు రక్షణ కల్పిస్తుంది. విటమిన్ ఎ సమృద్ధిగా ఉండే రామ్ సీత ఫలం చర్మం, జుట్టు, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై మొటిమలు, వయసు ముదిరిన ఛాయలను తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లకు సంబంధించిన సమస్యలను నివారించడంలో కూడా ఈ పండు ప్రయోజనకరంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించి, గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రామ్ సీత ఫలం తినడం వల్ల శరీరంలో పోషకాల శోషణ మెరుగుపడుతుంది.

## బండి మీద బజ్జీలు మీ ఫేవరెట్టా



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము. రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ A, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు. బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి. బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

## ఈ సూపర్ ఫుడ్స్ తింటే షుగర్ ఇక మీ జోలికి రాదు..!




రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయడం మధుమేహ బాధితులకు ఎంతో ముఖ్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేకమైన పదార్థాలను చేర్చడం ద్వారా మంచి ఫలితాలు కనిపించొచ్చు. పసుపు.. శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచే సహజ ఔషధంగా పురాతన కాలం నుంచి ఉపయోగంలో ఉంది. ఇందులో ఉండే ముఖ్యమైన కర్క్యూమిన్ పదార్థం శరీర ఇన్సులిన్ వినియోగాన్ని పెంచేలా పని చేస్తుంది. దీన్ని తేనెతో కలిపి తీసుకుంటే గ్లూకోజ్ స్థాయి సమతుల్యంలోకి వచ్చేందుకు సహకరిస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. ఉసిరిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి శరీరానికి రోగనిరోధక శక్తిని అందించడమే కాకుండా.. షుగర్ నియంత్రణలోనూ ఉపయోగకరంగా ఉంటుంది. ఉసిరి రసం లేదా తాజా ఉసిరికాయ మధుమేహ నియంత్రణకు మంచి సహాయకారిగా మారుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయి తగ్గించేందుకు సహాయం చేస్తుంది. దాల్చిన చెక్క ఆహారంలో ఉపయోగించడమే కాకుండా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పని చేస్తుంది. దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల శరీరానికి ఇన్సులిన్‌ను మెరుగైన రీతిలో ఉపయోగించుకునే సామర్థ్యం కలుగుతుంది. టీ లేదా గోరు వెచ్చని నీటితో దీన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. బ్రొకోలీ, క్యాబేజీ వంటి కూరగాయలు విటమిన్ సి, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. గ్లూకోజ్‌ను శరీరంలో శక్తిగా మార్చే ప్రక్రియను మెరుగుపరచడంలో ఈ పదార్థాలు పాత్ర పోషిస్తాయి. ఇవి తరచూ భోజనంలో చేర్చడం ద్వారా చక్కెర నియంత్రణకు తోడ్పడతాయి. యాపిల్‌లో ఉండే ఫైబర్ వల్ల తీసుకున్న ఆహారం రక్తప్రవాహంలోకి చక్కెరగా త్వరగా మారకుండా సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఒక యాపిల్ తింటే శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు గ్లూకోజ్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం, వాల్ నట్స్, చియా గింజలు.. ఈ డ్రైఫ్రూట్లు శరీరానికి శక్తిని అందిస్తూ.. ఒక్కసారిగా షుగర్ పెరగకుండా నియంత్రణలో ఉంచేందుకు దోహదపడతాయి. ఇవి ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగి ఉండటం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యం చేస్తాయి. చిన్న పరిమాణంలో రోజు తీసుకోవచ్చు. పొటాషియం, ఫైబర్, విటమిన్ సి అధికంగా ఉండే ఈ పదార్థాలు షుగర్‌ను తగ్గించడంలో సహకరిస్తాయి. నారింజ, ముల్లంగి, క్యారెట్ లాంటి పదార్థాలను ఆహారంలో చేర్చడం వల్ల మధుమేహ లక్షణాలు తగ్గే అవకాశం ఉంది. ఈ పదార్థాలను రోజూ సరైన మోతాదులో తీసుకుంటే మధుమేహాన్ని నియంత్రించగలుగుతారు. వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ ఈ సూపర్ ఫుడ్స్‌ను ఆహారంలో చేర్చడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## ముక్కులో నుండి రక్తం వస్తుందా..?

వేసవికాలం రాగానే ఉష్ణోగ్రతలు తీవ్రమవుతాయి. వేడి అధికంగా ఉన్న రోజుల్లో శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది. నీరు తగ్గిపోతే ముక్కులో ఉండే లోపలి భాగాలు పొడిబారి బలహీనంగా మారుతాయి. అలాంటి పరిస్థితుల్లో ముక్కులో చిల్లు పడి రక్తం కారడం మొదలవుతుంది. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చు. శరీరానికి అవసరమైన తేమ అందాలంటే ప్రతిరోజూ ఎక్కువగా నీరు తాగాలి. వేడి ఎక్కువగా ఉన్న రోజులలో కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగడం మంచిది. అదనంగా కొబ్బరినీరు, నిమ్మకాయ రసం వంటివి కూడా తాగితే ఒంట్లో నీరు సరిగ్గా ఉంటుంది. నీటి ద్వారా లోపలికి తేమ చొచ్చుకుపోతే ముక్కు పొడిబారే ప్రమాదం తగ్గుతుంది. వేసవిలో పొడి గాలి ప్రభావం వల్ల ముక్కు లోపలి చర్మం ఎండిపోతుంది. దీన్ని నివారించేందుకు వాసెలిన్ లేదా ముక్కుకు సంబంధించిన మృదువైన మాయిశ్చరైజర్‌ను రోజుకు రెండు మూడు సార్లు వాడాలి. ఇది లోపలి పొరలకు తేమ అందించి చిల్లు పడి రక్తం కారే అవకాశం తగ్గిస్తుంది. బయట సూర్యుడు మండిపోతున్న సమయంలో నేరుగా వెలుతురు తాకకుండా చూసుకోవాలి. తలపై స్కార్ఫ్ లేదా బట్టతో ముఖం కవర్ చేసుకుంటే వేడి తక్కువగా తగులుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. ఇంట్లో గాలిలో నీటి శాతం తగ్గిపోతే ముక్కు ఎండిపోయి ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు హ్యూమిడిఫైయర్ లేదా తక్కువ టెంపరేచర్‌లో పనిచేసే ఏసీ వాడితే గాలిలో తేమ పెరుగుతుంది. ఇది ముక్కులో తడిని ఉంచుతుంది. ముక్కు దిబ్బడగా ఉంటే గట్టిగా ఊపిరి పీల్చినా లేదా గట్టిగా తుమ్మినా లోపల రక్తనాళాలు పగిలిపోవచ్చు. అలాంటప్పుడు మెల్లగా శుభ్రం చేయాలి. సలైన్ స్ప్రే వాడితే ముక్కు శుభ్రంగా అవ్వడమే కాకుండా తడిగా కూడా ఉంటుంది. పొడిబారిన ముక్కులో కొందరికి దురదగా అనిపిస్తుంది. అప్పుడు గోకితే లోపల నాజూకైన నాళాలు దెబ్బతిని రక్తం కారుతుంది. అందుకే చేతులతో ముక్కు గోకకుండా జాగ్రత్త పడాలి. నిద్రపోయేటప్పుడు తల కొంచెం పైకి ఉండేలా దిండు పెట్టుకుంటే ముక్కు మీద ఎక్కువ బరువు పడదు. దానివల్ల రాత్రిపూట ముక్కులోంచి రక్తం రాకుండా ఉంటుంది. తరచుగా ముక్కులోంచి రక్తం



కారుతూ ఉంటే లేదా ఒకేసారి ఎక్కువ వస్తే లైట్ తీసుకోకూడదు. తప్పకుండా డాక్టర్‌ను కలవాలి. ఇది ఎప్పటికీ తగ్గని సమస్య అయితే అసలు కారణం ఏంటో తెలుసుకొని సరైన ట్రీట్‌మెంట్ తీసుకోవాలి.

## ఈ కూరగాయలు తింటే మలబద్ధకం గ్యారెంటీ..?



ఆహారం శరీరానికి శక్తినిస్తుంది, ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కానీ ప్రతి ఆహార పదార్థం అందరికీ ఒకేలా పనిచేయదు. కొన్ని పోషకాలతో నిండిన కూరగాయలు కూడా కొంతమందిలో జీర్ణ సమస్యలు కలిగించవచ్చు. ముఖ్యంగా మలబద్ధకం సమస్య కొన్ని కూరగాయల కారణంగా తలెత్తే అవకాశముంది. బెండకాయను చాలా మంది ఫ్రై గా చేసి తినడం ఇష్టపడతారు. ఇందులోని పీచు అధికంగా ఉండటంతోపాటు, జిగట పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొందరికి సులభంగా జీర్ణం కావు. తరచూ ఎక్కువగా తీసుకుంటే మలబద్ధకానికి దారి తీస్తుంది. బాగా జీర్ణం కాని ఆహారం పేగుల్లో ఎక్కువసేపు ఉండిపోతే మలం సరిగా బయటకు రాదు. బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ మొలకలలో ఫైటోకెమికల్స్, విటమిన్లు మెండుగా ఉన్నప్పటికీ.. కొంతమందిలో ఈ కూరగాయలు తీసుకున్న వెంటనే ఉబ్బసం, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి పరిస్థితుల్లో మల విసర్జన సాఫీగా జరగక మలబద్ధకం తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వీటిని బాగా వండకుండా తింటే ఇబ్బందులు తలెత్తవచ్చు. క్యారెట్‌ను ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయగా భావిస్తారు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కానీ దీన్ని పచ్చిగా తీసుకున్నప్పుడు లేదా అధిక మోతాదులో తిన్నప్పుడు జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. తిన్నది సరిగా జీర్ణం కాకపోతే మలం గట్టిగా అయి మలబద్ధకం వస్తుంది. సెలెరీలో కరగని పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. శరీరానికి ఇది అంతగా సరిపోకపోతే మల విసర్జనలో ఆటంకం కలిగి మలబద్ధకంగా మారుతుంది. ఈ కూరగాయను తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. పైవన్నీ మన ఆరోగ్యానికి మంచి కూరగాయలే అయినా.. కొన్నిసార్లు వీటి వల్ల మలబద్ధకం లాంటి సమస్యలు రావచ్చు. మన శరీరానికి ఏది సరిపోతుందో తెలుసుకొని మనం తినే విధానాన్ని మార్చుకోవడం మంచిది. ఒకవేళ సమస్యలు ఎక్కువైతే డాక్టర్ ను కలవడం ఉత్తమం.


## కాకరకాయ అని పారిపోతున్నారా..?

కాకరకాయ చూడగానే చాలా మంది ముఖం తిప్పేసుకుంటారు.. కానీ, కాకరకాయ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే చిన్న ముక్కకూడా వదిలిపెట్టకుండా తినేస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉండే కాకరకాయ ఒక ఔషధం కంటే తక్కువేమి కాదని అంటున్నారు. కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, ఆమ్లత్వం, ఇతర కడుపు సమస్యలను తగ్గిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. హానికరమైన వ్యాధులతో పోరాడి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కాకరకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. కాకరకాయ జ్యూస్ చర్మాన్ని శుభ్రంగా, ప్రకాశవంతంగా చేస్తుంది. దీనిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, మచ్చలు ఇతర చర్మ వ్యాధులను తగ్గిస్తాయి. అంతేకాదు. కాకరకాయను క్రమం తప్పకుండా తీసుకోవటం వల్ల జుట్టుకు పోషణనిస్తుంది. చుండ్రును తగ్గిస్తుంది. జుట్టును బలంగా, మెరిసేలా చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో కూడా కాకరకాయ సహాయపడుతుంది. కాకరకాయ తినడం వల్ల ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాకరకాయ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచి ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. కాకరకాయ అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించే గుణం ఉంటుంది. డయాబెటీస్‌తో



బాధపడేవారికి ఇన్సులిన్ నిరోధకతను కలిగి ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలను తొలగిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సరైన జీర్ణక్రియను కూడా నిర్వహిస్తుంది. కాకరకాయ రసం కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి కాకరకాయ మంచిది. బరువు తగ్గాలని ప్రయత్నించేవారు క్రమం తప్పకుండా ఈ కాకరకాయ కూరగా, లేదంటే జ్యూస్‌గా కూడా తీసుకొచ్చునని చెబుతున్నారు. కాకరకాయ జీవక్రియను పెంచుతుంది. ఫ్యాట్ బర్నింగ్ కెపాసిటీ కలిగి ఉండదు. కాకరకాయ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# సినిమా




# నాని ‘హిట్ 3’ సంచలనం.. విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్!

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని నటించిన తాజా చిత్రం ‘హిట్ 3’ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న ‘హిట్ 3’ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను దాటి, నిర్మాతలకు లాభాల పంట పండిస్తోంది. ‘హిట్’ ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో చిత్రంపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకుంటూ, హిట్ 3 సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సఫలమైంది. నాని నటన, శైలేష్ కోలను కథనం, దర్శకత్వం సినిమా విజయానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు  చెబుతున్నారు. తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ చిత్రం రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. దాంతో, నాని అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావడంతో ఆనందిస్తున్నారు.

# ఈసారి తిరుమల దర్శనం.. జీవితంలో మర్చిపోను

‘నా జీవితంలోనే ఈ రోజు (మే 08) స్వామి దర్శనం అద్భుతంగా జరిగింది. థ్యాంక్స్ టూ అభయ్(కొడుకు). నిన్న రాత్రి స్వాతి(భార్య)–నేను మా రూంలో నిద్రపోతుంటే.. అభయ్ ఎవరితోనూ మాట్లాడుతున్నట్లు అనిపించి వచ్చి చూశాం. చేతిలో స్వామి కీ చైన్ పట్టుకుని దేవుడితో మాట్లాడుతూ కనిపించాడు. తనతో పాటు ఇంటికి వచ్చేయమని వెంకటేశ్వర స్వామిని అడుగుతున్నాడు. ఇదంతా చూసి నాకు చాలా ముద్దుగా అనిపించింది. ఈ రోజు ఉదయం దర్శనం ముగిసిన తర్వాత బయటకొచ్చేస్తుంటే అయ్యగారు(దేవుడు) నుంచి మరోసారి పిలుపు వచ్చింది. దాదాపు 10 నిమిషాల పాటు గర్భగుడిలో కూర్చున్నాం. ఇదంతా అనిర్వచనీయమైన అనుభూతి. అభయ్ కి దేవుడి ఇచ్చిన బహుమతిలా అనిపించింది. నమో వెంకటేశాయ’ అని శైలేష్ కొలను రాసుకొచ్చాడు. స్వతహాగా డాక్టర్ అయిన శైలేష్ కొలను.. ఆస్ట్రేలియాలో జాబ్ చేశాడు. కానీ సినిమాలపై ఆసక్తితో తిరిగి స్వదేశానికి వచ్చేశాడు. 2020లో ‘హిట్’ మూవీతో సక్సెస్ అందుకున్నాడు. దీని తర్వాత హిట్ 3, సైంధవ్, తాజాగా హిట్ 3 చిత్రాలతో ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేశాడు. త్వరలో కొత్త ప్రాజెక్ట్ గురించి ప్రకటించనున్నాడు.





# మరో డిఫరెంట్ మూవీతో మంచు హీరో

గత కొన్నిరోజుల నుంచి మంచు కుటుంబం వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎందుకంటే మనోజ్–విష్ణు మధ్య మొదలైన పంచాయితీ.. కొన్నిరోజుల ముందు వరకు కూడా సాగింది. మరీ ముఖ్యంగా ‘కన్నప్ప’కు పోటీగా తన ‘భైరవం’ సినిమాని రిలీజ్ చేస్తానని మనోజ్ ప్రకటించడం హాట్ టాపిక్ ?అయింది. కన్నప్ప వాయిదా పడటంతో మనోజ్ కూడా సైలెంట్ అయిపోయాడు. సరే ఈ సంగతులన్నీ పక్కనబెడితే మంచు మనోజ్ నుంచి మరో క్రేజీ న్యూస్ బయటకొచ్చింది. ‘అత్తరు సాయిబు’ పేరుతో ఓ సినిమా చేయబోతున్నాడని టాక్ వినిపిస్తుంది. గతంలో ‘90 ఎమ్ఎల్’ తీసిన దర్శకుడు శేఖర్ రెడ్డి.. మనోజ్ తో మూవీ చేయబోతున్నాడని తెలుస్తోంది. టైటిల్ చూస్తేనే సమ్ థింగ్ డిఫరెంట్ అనేలా ఉంది. మరి ఈ మూవీలో మనోజ్ ఎలా కనిపిస్తాడో ఏమో? ప్రస్తుతానికి ఇదంతా ఇంకా అనధికారికమే.  త్వరలో ప్రకటిస్తారేమో? మనోజ్ కెరీర్ విషయానికొస్తే.. చాన్నాళ్లుగా సినిమాలకు దూరమైన ఇతడు.. ‘మిరాయ్’, ‘భైరవం’ సినిమాల్లో నటించాడు. ఈ రెండు ఈ ఏడాదే థియేటర్లలోకి రానున్నాయి



## వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..

# కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ

రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ ‘బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్ధామా? అన్నది తేల్చా ల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

-మొదటిపేజీ తరువాయి

గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది. ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్%-%1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్%-%2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం%-%బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి



చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్థకమవుతుంది.

**ఉరవకొండకు హామీలు..**

ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్జ్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం.

**పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం**

అభివద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం అని పేర్కొన్నారు.

**పేద కుటుంబానికి అండగా..**

బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ

నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, నా భర్తకు ఉపాధి కల్పించాలని సీఎంను కోరారు. సీఎం వెంటనే స్పందిస్తూ ఇల్లు నిర్మించడంతో పాటు నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ. 5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి ఎదిగిన అనంతయ్య పార్వతి కుటుంబాన్ని ఆదుకుంటానని ముందుకొచ్చారు.

# ఇక సీరియస్ యాక్షన్

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని



జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# మద్యం స్కాం... అందరూ ఇరుక్కున్నట్టేనా

**గుంటూరు :** ఏపీ మద్యం కుంభకోణంలోకీలక పరిణామం. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తేల్చింది. రూ.3200 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు నిర్ధారించింది. కీలక అరెస్టులను సైతం పూర్తి చేసింది. త్వరలో ఎలక వ్యక్తిని అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. ఇలాంటి సమయంలో ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్ట్ సిద్ధమవుతోంది. ఇప్పటివరకు జరిగిన విచారణలో తేలిన అంశాలు, ఆధారాలు తమకు ఇవ్వాలంటూ సిట్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైన సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా మద్యం కుంభకోణానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు ఈ బృందం చేస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డి అరెస్టు తర్వాత ఈ మొత్తం కుంభకోణం పై ఒక నిర్ధారణకు వచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఈ తరుణంలో ఈడి ఎంట్రీ ఇచ్చింది. మొత్తం వివరాలను తమకు ఇవ్వాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది. సిట్ అధిపతిగా ఉన్న విజయవాడ కమిషనర్ కు



లేఖ రాసినట్లు సమాచారం. దీంతో త్వరలో ఈ వివరాలను వీడితో కూడా పంచుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సిద్ధమవుతోంది. సిట్ నుంచి వివరాలు రాగానే ఈడి ఈ కేసును మనీ లాండరింగ్ చట్టం కింద నమోదు చేసి దర్యాప్తు చేయనుంది.కూటమి( అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం కుంభకోణం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సిఐడి దర్యాప్తు చేసింది. ప్రాథమిక వివరాలను వెల్లడించింది. అయితే సిఐడి దర్యాప్తు ఒక్కటే చాలదని.. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కూడా అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం ప్రాథమిక అంశాలతో పాటు లోతైన విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈడి ఎంట్రీ ఇచ్చింది. ఈడి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తో పాటు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు కూడా కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు మహిళా దిలీప్ కూడా అరెస్టు అయ్యారు. వీరితోపాటు మాజీ సీఎం జగన్కు కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ బీ గా పని చేసిన కృష్ణమోహన్ రెడ్డి, మరో నిందితుడు గోవిందప్ప అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో అరెస్టు చేసేందుకు సిట్ గాలిస్తోంది.వాస్తవానికి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలతో వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. కీలక నేత హస్తం ఉందని అనుమానిస్తోంది. పార్లమెంటులో టిడిపి పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ అంశంపైనే మాట్లాడారు. అటు తరువాత కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలిసి కీలక ఆధారాలు చూపించారు. అప్పటినుంచి మద్యం కుంభకోణం వేగవంతం అయ్యింది. సిట్ దూకుడుగా అడుగులు వేస్తోంది. అరెస్టులు సైతం కొనసాగాయి. ఇప్పుడు మనీ లాండరింగ్ కింద ఈడి ఎంటర్ కావడంతో.. కేసు మరింత బిగుసుకునే పరిస్థితి ఉంది.

## వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది

-మొదటిపేజీ తరువాయి

భగవంతుడిని ప్రార్థించాలని అన్నారు. శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయని చెప్పారు. వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిదని పవన్ కల్యాణ్ అన్నారు. ఇవాళ(శుక్రవారం) ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. జనసేన పక్షాన మంగళవారం ఉదయం షష్ఠ షణ్ముఖ క్షేత్రాలైన తిరుత్తణి, తిరుచెందూరు, పళని, తిరుపరంకుండ్రమ్, స్వామిమలై, పలముదిరచోళై క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేయించాలని నిర్ణయించామని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా ప్రతి క్షేత్రానికి ఒక శాసన సభ్యుడు, జన సైనికులను పంపించి పూజలు చేయిస్తామని చెప్పారు. కర్ణాటకలోని కుక్కే, ఘాటీ సుబ్రహ్మణ్య క్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్‌లోని మోపిదేవి, బిక్కవోలులోని సుబ్రహ్మణ్య ఆలయాలు, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయం, పిఠాపురం శ్రీ పురూహూతిక దేవి ఆలయాల్లో పూజలు చేయిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఆదివారం శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో సైన్యానికి సూర్య శక్తి తోడుండేలా పూజలు చేస్తునట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. వీటితోపాటు రాష్ట్రంలోని వివిధ క్షేత్రాల్లోనూ సైన్యం కోసం, యుద్ధ ప్రభావం ఉన్న జమ్ము, కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హరియాణ రాష్ట్రాల ప్రజల క్షేమాన్ని కోరుతూ పూజలు చేయాలని అన్నారు. క్రైస్తవ ధర్మాన్ని విశ్వసించేవారు చర్చిల్లో, ఇస్లాం ధర్మాన్ని ఆచరించేవారు మసీదుల్లో ప్రార్థనలు చేపడతారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు.మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

## జనాలకు దూరంగా మంత్రులు



**నెల్లూరు :** కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్.అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది.మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published
Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@